నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం | ఏప్రిల్ 02, 2024 | www.navatelangana.com

శ్రీనివాస్‌నాయక్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమించబడిన జాటోత్ శ్రీనివాస్‌నాయక్‌ను సోమవారం మండలంలోని కల్లెడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోల రమేష్, ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనిపార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, నాయకులు దుగ్యాల వసంతరావు, దండంపల్లి సైదులు, వడ్లకొండ రమేష్, వడ్లకొండ ప్రసాద్, ఎన్నమనేని వెంకటేశ్వరరావు, నీలం శ్రీనివాస్, డేగల రాకేష్, మెడగాని యాకయ్య, ముదురుకోళ్ల ప్రసాద్, మండలంలోని ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే మిర్చి నిలువ చేసుకోవాలి

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆశాజనకంగా లేని కారణంగా రైతులు తమ మిర్చి పంటను నాణ్యత దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ఇంటి వద్దే నిలువ చేసుకోవాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రెండు, మూడేండ్లుగా అధిక మొత్తంలో మిర్చి సరుకులు వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో అడ్తిదారులు ఎక్కువమంది ఖరీదుదారులకు సరుకు చూపించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించారని తెలిపారు. ఏరోజుకారోజు నగదు చెల్లిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సమన్వాయం చేస్తున్న కారణంగా వరంగల్ వ్యవసాయ మార్కెట్‌కు గతేడాదికంటే అధిక మొత్తంలో మిర్చి పంటను ఉమ్మడి వరంగల్ జిల్లా నుండే కాకుండా తెలంగాణలోని ఇతర జిల్లాల నుండి ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చారని, దీంతో మార్కెట్ పరిధిలోని కోల్డ్ స్టోరేజీలు పూర్తిగా రైతుల సరుకులతో నిండిపోయాయని తెలిపారు.కాబట్టి రైతులు తమ మిర్చిని తగిన జాగ్రత్తలు తీసుకొని ఇంటి వద్ద నిలువ చేసుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీకి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-రాయపర్తి

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎంపీడీఓ కిషన్ అన్నారు. సోమవారం మండలంలోని పెర్కవేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో లక్ష్మీ ప్రసన్న గ్రామైఖ్య సంఘం వారిచే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రైతుల పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను రైతులు అందిపుచ్చుకోవాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, బి గ్రేడ్ ధాన్యానికి 2183, మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తుంది అని వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సైతం రైతులకు త్రాగునీరు, నిలువ నీడ ఏర్పాటు చేసి టార్పాలిన్స్ ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ కుమార్, సిసి దేవేంద్ర, సిఏలు రమాదేవి, మంగమ్మ, దివ్య నిర్వాహకులు సుజాత, రాణి, మిల్లర్లు జాటోత్ హమ్య నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : వరి ధాన్యం కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి యాకయ్య కోరారు.సోమవారం మండలంలో పల్లార్ గూడ గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ - ఐకేపీ సంగమేశ్వర (ఎఫ్ పి జి) మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో, ఏఓ యాకయ్య ఏపీఎం డి కిషన్, ఎఫ్ పి సి అధ్యక్షురాలు లక్ష్మి, మాజీ సర్పంచ్ కక్కెర్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ కట్టయ్య, సీసీ బొజ్జ సురేశ్, కార్యదర్శి అజయ్, నాగమణి విఓ అధ్యక్షురాలు జ్యోతి, కోశాధికారి సజన, శ్వేత, సంధ్యారాణి విఓ అధ్యక్షురాలు పద్మ, స్వరూప, మంగమ్మ విఓఏలు యాకయ్య రజిత, రైతులు స్వామి, వీరస్వామి, సాంబయ్య,స్వామి, చారి, మల్లేశం, ప్రభాకర్, రాజు, చందులాల్ స్వయం సహాయక సంఘ సభ్యులు, మహిళలు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని దీక్షకుంట గ్రామంలో ఐకెపి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ ఏపీయం శ్రీనివాస్ మహిళా సంఘ సభ్యులతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీయం మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భానుప్రకాష్, సీసీ శారద, భూలక్ష్మీ, విమత, మధులత, వివోఏలు యాకాంబ్రం, మధుకర్, రైతులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని మాల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం వాసుదేవా గ్రామ సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2020, కామన్ గ్రేడ్ ధాన్యానికి రూ.లు 2180 ప్రభుత్వ మద్దతు ధర వుంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాకేష్, సీసీలు సుధాకర్, రవీందర్ రాజు, వీవో అధ్యక్షురాలు సుమలత, కమిటీ సభ్యులు, వీవోఏలు యాకస్వామి, రమేష్ పాల్గొన్నారు.



కూలీలకు నీడ, తాగునీటి సౌకర్యం కల్పించాలి

- ఎంసీపీఐ మండల కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్

నవతెలంగాణ-సంగెం

గ్రామాలలో గ్రామీణ ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో నీడ సౌకర్యం, మంచినీళ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నారని ఎంసీపీఐ మండల కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ అన్నారు. మండలంలోని కుంటపల్లి, సంగెం గ్రామాలలో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 12గంటల దాకా హాజరు పట్టిక అనే పేరుతో కూలీలను ఇబ్బందులు చేస్తూ ,కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో నీడ సౌకర్యం కల్పించకుండా ప్రభుత్వ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. గత వారం రోజుల నుండి విపరీతంగా ఎండలు మొదలు కావడంతో కూలీలు ఆ ఎండలలోనే పని చేయడంతో వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కూలీలకు నెల రోజులైనా పైసలు రావడం లేదని అన్నారు. కష్టపడి పని చేసిన కూలీ డబ్బులను వెన్నువెంటనే చెల్లించాలి వచ్చిన డబ్బులతో ఆ కూలీ వారు వారి యొక్క కుటుంబానికి సమకూర్చుకుంటారు కానీ నెలల కొద్ది పని చేసిన డబ్బులు రాకపోవడంతో వాళ్ల కుటుంబంలో అనేక బాధలతో గడప గడుపు కుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కూలీలు పనిచేస్తున్న పని స్థలంలో నీడ సౌకర్యం వాటర్ సౌకర్యం కల్పించి ఐదు రోజులకు ఒకసారి కూలీ డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో తెరపైకి దయానందరెడ్డి

వరంగల్‌లో సుధీర్ఘకాలం పని చేసిన పోలీసు అధికారి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుధీర్ఘకాలంగా పనిచేసిన దయానందరెడ్డి పేరు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. పీపుల్స్ వార్ నక్సల్స్ కదలికలపై పూర్తిస్థాయి పట్టున్న అధికారుల్లో దయానందరెడ్డి ఒకరు. జిల్లాలో ఎస్సై, ఇన్స్‌పెక్టర్ హోదాలో పలు ప్రాంతాల్లో పని చేసిన అనంతరం ఆంధ్రా ప్రాంతానికి డీఎస్పీగా వెళ్లారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఎస్ఐబీలో ఓఎస్‌డిగా పని చేశారు. ఎస్ఐబి ఛీఫ్ ప్రభాకర్‌రావుకు అత్యంత నమ్మకస్తుడిగా దయానందరెడ్డి పనిచేసినట్లు ప్రచారం జరుగుతుంది. దయానందరెడ్డి పేరు ప్రచారంలోకి రావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.



ఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతుంది. పోలీసు అధికారుల పేర్లు వరుసగా తెరపైకి వస్తుండడం చర్చకు దారితీసింది. తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేసిన దయానందరెడ్డి పేరు తెరపైకి రావడం గమనార్హం. పరకాల, నర్సంపేట, వరంగల్ నగరంతో పాటు, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో సబ్ ఇన్స్‌పెక్టర్‌గా, ఇన్స్‌పెక్టర్‌గా కొన్నేండ్లపాటు పని చేశారు. నక్సల్స్ కదలికలపై పూర్తిస్థాయిలో పట్టు వున్న అధికారుల్లో దయానందరెడ్డి ఒకరు. డిఎస్పీగా పదోన్నతి వచ్చాక ఆంధ్రా ప్రాంతంలోని అనంతపురంలో పని చేశారు. రాష్ట్ర విభజన అనంతరం అడిషనల్ ఎస్పీగా పదోన్నతితో పనిచేశారు. ఎస్ఐబిలో ఓఎస్‌డిగా పనిచేశారు. ఎస్ఐబి ఛీఫ్‌గా పని చేసిన ప్రభాకర్‌రావుకు అత్యంత సమ్మకస్తుడిగా దయానందరెడ్డి వ్యవహరించినట్లు విచారణలో తేలినట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో ఈ కేసు వ్యవహారంలో మరికొందరి పేర్లు బహిర్గతమయ్యే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. దయానందరెడ్డి పోలీసు అధికారిగా నక్సల్స్ ఏరివేతలో కీలకంగా వ్యవహరించడంతో పదోన్నతులు సైతం త్వరితగతిన వచ్చాయి. ఈ కేసులో ఒక్కొక్క అధికారి పేరు తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది.

పలువురు బీఆర్ఎస్ నేతల పేర్లు..

ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు బీఆర్ఎస్ నేతల పేర్లు బహిర్గతమయ్యే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తనంతట తానే ఫోన్ ట్యాపింగ్ కేసులో నన్ను ఇరికించే ప్రయత్నం చేస్తున్నట్లు బహిరంగంగానే ప్రకటించిన విషయం విదితమే. ఇదిలావుంటే ఈ జిల్లాలో పని చేసిన ఇద్దరు పోలీసు అధికారులను ఇప్పటికే అధికారులు విచారించినట్లు ప్రచారం జరుగుతుంది. ఎస్ఐబీ ఛీఫ్ ప్రభాకర్‌రావు స్వస్థలం వరంగల్ జిల్లానే కావడం, ఇక్కడే సుదీర్ఘకాలంగా పని చేసిన పోలీసు అధికారి దయానందరెడ్డి ఆయనకు నమ్మకంగా వ్యవహ రించడం గమనార్హం. ఈ క్రమంలో త్వరలోనే దయానందరెడ్డికి విచారణ అధికారులు నోటీసు ఇచ్చే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాత్రమే కాకుండా మరికొంత మంది కీలక బీఆర్ఎస్ నేతల పేర్లు కూడా ఈ కేసులో బహిర్గతమయ్యే అవకాశమున్నట్లు తెలుస్తుంది.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్



ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వేసవి వడగాల్పులు, వడదెబ్బ, బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, దీనిపై ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని దష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన అనారో గ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉండి ప్రాణాపాయ స్థితికి చేరుకునే అవకాశం ఉన్నది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి ప్రాణ నష్టం లేకుండా చూడాలని తెలిపారు. జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా ఎక్కువ వేడి గాలులు వీచడం వలన పెరుగుతున్నదని, వడదెబ్బ తలగకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేసవికాలంలో వచ్చే చర్మవ్యాధులకు దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు చేయించుకోవాలని, వడదెబ్బ కొరకు జిల్లావ్యా ప్తంగా రెస్పాండ్ టీములను 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో 118 ఆరోగ్య ఉప కేంద్రాలలో రెస్పాండ్ టీమ్లను ఏర్పాటు చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె వెంకటరమణ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎపిడమిక్ సెల్ రెస్పాండ్ టీం క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నతెలంగాణ-నర్సంపేట



ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని, బాధ్యతగా పని చేయాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. మంగళవారం నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణితో కలిసి నర్సంపేట బిట్స్ కళాశాలలో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నర్సంపేట అసెంబ్లీ సెగ్మెంట్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ శిభిరంకు అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. లోకసభ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఎలాంటి సందేహాలు ఉన్న నివృతి చేసుకోవాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికల శిక్షణలో భాగంగా తొలివిడత ట్రెనింగ్ ఇవ్వనున్నట్టు తెలిపారు. బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వివి ప్యాట్‌ల అమరిక తదితర అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. బాధ్యతాయుతంగా, సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని, 2వ, 3వ దఫాలలో శిక్షణ నిర్వహిస్తామన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు సెక్టార్ అధికారులు పూర్తి సహకారం అందజేస్తారన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ప్రతి ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును ఖచ్చితంగా వినియో గించుకోవాలన్నారు. మరో రెండు రోజుల పాటు శిక్షణ కొనసాగించనున్నట్లు చెప్పారు. శిక్షణలో ట్రైనర్ల్, అధికారులు పాల్గొన్నారు.



రిటైర్డ్ వైద్యాధికారి మృతికి పలువురి సంతాపం

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడకు చెందిన విశ్రాంత వైద్యాధికారి ఎట్టం పిచ్చయ్య(76) మృతికి పలువురు నేతలు సంతాపం తెలిపారు. పిచ్చయ్య మృతదేహంపై పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాలవేసి సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, యూత్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ ఛైర్మన్ ఆవుల చెంద్రయ్య, ఎంపీటీసీ రవి, దుదిమెట్ల కొమురయ్య,బోడ శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి, యాదగిరి తదితరులు సంతాపం తెలిపారు. రిటైర్డ్ వైద్యాధికారి మృతికి నెక్కొండ సొసైటీ ఛైర్మన్ మారం రాము, సీనియర్ నాయకులు తాటిపెల్లి శివకుమార్, ఈదునూరి వెంకన్న, ఈదునూరి రమేష్, తిరుపతిరెడ్డి సంతాపం ప్రకటించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నెక్కొండ మండల అధ్యక్షులు గటిక మల్లయ్య, విశ్రాంత ఉద్యోగులు సంతాపం తెలిపారు.



నేటి నుంచి గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మట్టెవాడ శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం ఆవరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆ కమిటీ అధ్యక్షులు యిరుకుల్ల రమేష్ అన్నారు. యిరుకుల్ల రమేష్ ఆధ్వర్యంలో వరంగల్ శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానం అవరణంలో సోమవారం గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 2 నుండి 7వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట నవీన్‌కుమార్, కొత్త వెంకటకష్ణ, పబ్బ విశ్వప్రసాద్, బేజుగం రజినీకాంత్, నాగేశ్వర్‌రావు, దివ్వెల నాగరాజు, శ్రీనివాస్, నీలా రాజన్న, పబ్బ కిషోర్, గుండా రాజేష్, దొడ్డ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, న్యాయవాది పల్లకొండ హరికుమార్ సోమవారం తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కొండా మురళి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా మురళి మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థికి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చింతరాజు, బస్కే రాజు, పల్లకొండ శ్రీనివాస్, కుతాటి సాంబరాజు, చింత కష్ణ, హనుమంతు, వినోద, లక్ష్మి, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్, గోపాల నవీన్ రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వప్న పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యక్తి మరణాంతరం నేత్రదానం చేయడం వల్ల ఇద్దరు అంధులకు చూపు వస్తుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని కరీమాబాద్ ఎస్ ఆర్ ఆర్ తోట ప్రాంతానికి చెందిన సిరిపురపు కనకమ్మ (70) అనారోగ్యంతో ఎంజీఎం ఆస్పత్రిలో మృతి చెందింది. కనకమ్మ కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ఆమె నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా భావించి జీవితాన్ని సార్ధకం చేసుకోవాలన్నారు. కనకమ్మ కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని నేత్రదానం చేసేందుకు మరింత మంది ముందుకు రావాలని కోరారు. అనంతరం కనకమ్మ కుటుంబ సభ్యులకు కతజ్ఞతలు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కనకమ్మ కుటుంబ సభ్యులు సంపత్, వీరస్వామి, ఉమ, నేత్ర వైద్యశాల సిబ్బంది నరేందర్, రాజేందర్ అసోసియేషన్ ప్రతినిధులు రాజమౌళి, ఉపేందర్ రెడ్డి, శంకర్ రావు యాదవ్, రాజేంద్ర ప్రసాద్, సంజీవరావు, కేదారి, తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మధ్య దళారులకు నమ్మి నష్టపోవద్దని రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని వ్యవసాయ సహకార సంఘం సీఈవో ఓదెల లక్ష్మయ్య అన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం పెంచికలపేట వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నీరుకుల్ల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీఈఓ ఓదెల లక్ష్మయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది కే చిరంజీవి, జై రఘుపతి, ఎం మల్లికార్జున్, రైతులు హర్షం మూర్తి, అల్లం యాకయ్య, చిర్ర శ్రీకాంత్, హర్షం చిన్న, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2203 క్వింటాలు కు మద్దతు ధర, సి గ్రేడ్‌కు రూ. 2123 మద్దతు ధర ఇస్తుందన్నారు.



ధర్మసాగర్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము సీఈఓ రాజిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యము కొనుగోలు కేంద్రన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ ప్రభుదేవ్ వంశీ,సిబ్బంది కుమారస్వామి, మురళీకష్ణ పాల్గొన్నారు.

దామెర : మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిరి గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా డీపీఎం దాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ కేవీ రంగాచారి, ఏపీఎం ఝాన్సీ, ఏఈఓ శివలీల పాల్గొన్నారు.



వరంగల్ ఎంపీగా గెలిపించాలి

ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి, సినీ నటుడు బాబుమోహన్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తనను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి, సినీ నటుడు బాబుమోహన్ అన్నారు. హన్మకొండ జిల్లా ములుగు క్రాస్ రోడ్డులోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాబుమోహన్ మాట్లాడారు. తాను పుట్టింది, పెరిగింది నా బాల్యం అంతా వరంగల్ జిల్లాలోనే గడిచిందని తెలిపారు. తాను వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రజా శాంతి పార్టీ నుంచే పోటీ చేస్తున్నా అని అన్నారు. తాను వేరే ఏ పార్టీ నుండి పోటీ చేయనని క్లారిటీ ఇచ్చారు. పార్టీ మారుతున్నట్లు లీకులు ఇస్తూ చీప్ రాజకీయాలు చేయకండి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పుట్టిన వరంగల్‌లో శభాష్ అనిపించుకునేలా ప్రజలకు సేవా చేస్తానని తెలిపారు. వరంగల్ ప్రజలు తనను గెలిపించాలని, మంచి చేయాలనీ ఉద్దేశంతో పోటీ చేస్తున్న అన్నారు. కేసీఆర్ లాగా కే.ఎల్. పాల్ అబద్ధాలు చెప్పరని,ఉచిత విద్యా, ఉచిత వైద్యం తాను గెలిచాక ఇప్పిస్తా అన్నారు. పేద వారికి అందరికీ ఉచిత పింఛన్లు అందిస్తానని హామీ ఇచ్చారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధించేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. నేను పార్టీలో చేరిన రోజే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజా శాంతి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.



ఆత్మకూరు పీఆర్‌డీఈగా భానుకుమార్

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పంచాయతీ రాజ్ శాఖ డీఈ లింగారెడ్డి బదిలీ కావడంతో ఆయన స్థానంలో నూతన పిఆర్ డీఈ గా భాను కుమార్ పదవి బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని డీఈ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన భానుకుమార్‌కు స్థానిక పిఆర్ ఏఈ లత, డిఈఈ సరోజన, హనుమకొండ ఏఈ బిక్షపతి పుష్ప గుచ్ఛాన్నిఅందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



దేవాదుల ఉత్తర కాల్వ తూము నీటిమట్టం పరిశీలన

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాష్ట్రంలో ఎన్నడూ లేని స్థాయిలో కరువు ఛాయలు ఏర్పడ్డాయని, దీనివల్ల రైతులు ఇబ్బంది పడక తప్పడం లేదని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి చిట్టెంపల్లి ఐలయ్యలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు, రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, ధర్మసాగర్ మండలంలోని దేవాదుల ఉత్తర కాలువ తూము దగ్గర నీటిమట్టాన్ని పరిశీలించారు. అక్కడే దేవాదుల డీఈ ప్రశాంతి, ఏఈ అరవింద్‌తో మాట్లాడి నీటిమట్టం తక్కువగా ఉన్న మోటార్లు ఆఫ్ చేశారని తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వర్షపాతం ఈ సీజన్లో ఒకేరోజు నమోదు కావడంతో అటు ప్రాజెక్టుల్లో త్వరగా నీటిమట్టం తగ్గిపోయిందని, గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి తలెత్తలేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిపోవడంతో, నీటి పంపింగ్ సాధ్యం కాక ఎల్లమిడిలో కూడా నీరు తక్కువగా ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాదుల మూడో పనులను సరైన టైంలో పూర్తి చేయకపోవడం వల్ల, జలాశయాల్లోకి రైతులకు అవసరం పడే స్థాయిలో నీటిని పంపించేసుకోలేక పోయామని విమర్శించారు. వ్యవసాయ రంగానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నుంచి బిజెపి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సంతాజి కేత్రి లక్ష్మారెడ్డి కొలుగూరి రాజు ఎల్కతుర్తి మాజీ సర్పంచ్ గొడిశాల యాదగిరి గౌడ్ సదానందం పాల్గొన్నారు.



రైల్వే సర్వే పనులను అడ్డుకున్న రైతులు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్లే రైల్వే ట్రాక్ పనులు మూడో లైను పనులు పూర్తయ్యాయి. నాలుగవ లైన్ కోసం ముందస్తుగా సర్వే చేపట్టి పనులు చేస్తుండడంతో, మండలంలోని దండేపల్లి గ్రామ రైతులు తమ వ్యవసాయ భూములు పోయి తీవ్ర నష్టపోతున్నామని, సరి అయిన నష్టపరిహారం ఇవ్వకుండా పనులు ఎలా చేపడతారని, సర్వేను అడ్డుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి చెపుతామని పని చేస్తున్న అధికారులు తెలపడంతో ఆందోళన విరమించారు. ఆందోళనలో ఎంపీటీసీ బోయినపల్లి రజిత దేవేందర్ రావు, నాయిని నాయినేని మదన్‌మోహన్‌రావు ఉన్నారు.

టెట్‌పై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎం సదాశివరెడ్డి పదవి విరమణ సన్మాన సభ ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సన్మాన సభకు సభకు పాఠశాల కరస్పాండెంట్ నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ అధ్యక్షత వహించగా, టీఎస్ యుటీఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోయి ప్రభుత్వ పాఠశాలలో మనుగడ ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. సదాశివరెడ్డి ఉపాధ్యాయ హక్కుల కోసం, విద్యారంగ పరిరక్షణ కోసం ఎంతో కషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని, ఉపాధ్యాయులకు మాత్రం పదవి విరమణ అనేది లేకుండా ఎల్లప్పుడూ బోధించే అవకాశం ఉంటుందని తెలిపారు.

టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, ఉపాధ్యాయులకు టెట్ అర్హత పరీక్ష పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ,ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని ,బదిలీ పొంది రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియమించాలని అన్నారు.



అనంతరం రాష్ట్ర బాధ్యులు, జిల్లా బాధ్యులు, వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు సదాశివరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ కోశాధికారి లక్ష్మారెడ్డి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులు మాణిక్ రెడ్డి, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ ,ఎస్ మల్లారెడ్డి ,కే రంజిత్ కుమార్ ,తెలంగాణ ఆల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ డిప్యూటీ సెక్రటరీ తూర్పాని సీతారాం, మండల విద్యాశాఖ అధికారి రాంకిషన్ రాజు, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ,వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్ ,శ్రీ సజన్ ప్రసాదరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యులు వెంకట్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, చంద్రశేఖర రావు ,మురళీకష్ణ ,ఎస్ రమేష్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ జ్యోతి, ఎం అన్నాదేవి, వరంగల్ జిల్లా కోశాధికారి యస్.ఎ రవూఫ్, కిరణ్ కుమార్ జిల్లా కార్యదర్శులు శశిధర్‌రెడ్డి, మోజెస్, లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, పి చంద్రయ్య, కే సదానందంజిల్లా కోశాధికారి డి కిరణ్ కుమార్ మేకిరి దామోదర్,వెంకటేశ్వరరావు, పిఆర్టియు హనుమకొండ జిల్లా బాధ్యులు అని తిరుపతిరెడ్డి పాలిత శ్రీహరి జిల్లా బాధ్యులు డిటిఎఫ్ జిల్లా బాధ్యులు శ్రీనివాస్, సుదర్శనం తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటిఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ-సుబేదారి

వేసవిలో నీటి ఎద్దడి నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలు, జిల్లాలోని గ్రామాల్లో తాగునీటి సరఫరా, నిర్వహణపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, నిర్వహణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సక్రమంగా జరుగుతుందా, ఎక్కడైనా తాగునీటి సమస్యలు ఉన్నాయా, సమస్యలకు ఎలాంటి ఏర్పాట్లు, ఇబ్బందులు లేకుండా ఏమైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు, తాగునీటి సమస్యలపై ప్రజల ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు, అధికారుల పర్యవేక్షణ, తదితర వివరాలపై కలెక్టర్ సిక్తా పట్నాయక్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ, అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ వేసవిలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు



సత్వర చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సమస్యల పై అధికారులు, సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వేసవి కాలం దష్ట్యా తాగునీటికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, తాగునీటి సరఫరా లో ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. వేసవి కాలం దష్ట్యా ప్రజలు వడగాడ్పుల భారీనా పడకుండా ఉండేందుకు షేడ్ నెట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ కె. రాజయ్య, శ్రీనివాస్, శ్రీనివాసరావు, డీఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ స్థానాన్ని దళిత క్రైస్తవులకు ఇవ్వాలి



ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్టర్ల డిమాండ్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని తమకే కేటాయించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాస్టర్స్ డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ కేంద్రంలో కంచరకుంట పరిధిలో ఉన్న సెయింట్ పాల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాస్టర్లు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ స్థానాన్ని క్రైస్తవులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో క్రైస్తవులు ఒక వంతు భాగంగా అధికంగా ఉన్నారని అన్నారు. ఇతర పార్టీ నుంచి కొత్తగా పారాషుట్ వేసుకొని వచ్చేవారికి టికెట్ ఇవ్వకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే ఇవ్వాలని అది కూడా మహిళ దళిత క్రైస్తవరాలు గత కొన్ని సంవత్సరాల నుంచి క్రైస్తవులకు అన్ని విధాలుగా అండదండగా ఉంటూ మా సామాజికానికి కషి చేస్తున్న బొడ్డు సునీత-అనంద్ కుమార్ కి టికెట్ ఇవ్వాలని వారు కోరారు.రాహుల్ గాంధీ తెలిపిన దాని ప్రకారం కొత్తగా పార్టీలో వచ్చిన వారికి టికెట్ ఇవ్వబోమని మాట ఇచ్చారని ఇదే మాటపై కాంగ్రెస్ పార్టీ ఉండాలని కోరారు. ఏఐసీసీ ఇంచార్జ్ మల్లికార్జున్ కార్గే, రాహుల్ గాంధీ,సోనియా గాంధీ,ప్రియాంక గాంధీ, రోహిత్ చౌదరి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దీపా దాస్ మున్షి, వేం నరేందర్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యేలు మరోసారి పునర్ ఆలోచించి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ మహిళా దళిత క్రైస్తవరాలు బొడ్డు సునీత-అనంద్‌కుమార్‌లకు మాత్రమే కేటాయించాలని వారు కోరారు.

అనంతరం బొడ్డు సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి మాత్రమే ప్రాముఖ్యత ఇవ్వాలని, అది కూడా మహిళలకు మాత్రమే కేటాయించాలని కోరారు. వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్నామని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజక ప్రజలకు పూర్తి న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన, మహిళల హక్కుల ను కాపాడుకుందేకు పార్లమెంట్లో గొంతు విప్పి మీ సమస్యల పరిష్కారం మార్గం చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రై సిటీస్ క్రిస్టియన్ లీడర్ పోలేపక ఇమ్మానియాల్, దైవ జనులు మోజెస్సుతనియల్,స్టాలిన్, కుమార్,రత్నం,థామస్, పాల్ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున దైవజనులు పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని వినతి

బీఆర్ఎస్ నాయకుడు విక్టర్ బాబు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వరంగల్ ఎస్సీ రిజర్వుడు ఎంపీ టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ తరపున తనకు కేటాయించాలని బీఆర్ఎస్ నాయకుడు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యుడు సంగాల విక్టర్‌బాబు కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావుకు సోమవారం పలు అంశాలతో కూడినవినతి పత్రం అందజేశారు. దళిత బిడ్డగా విద్యార్థి దశలోనే 1992లో కాంగ్రెస్‌లో చేరి దివంగత మాజీ మంత్రి పీవీ రంగారావు ఆధ్వర్యంలో చురుకైన కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. తెలంగాణా సాధన ఉద్యమములో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సమయంలో మండలం పరిధిలోని గ్రామాల్లో యువకులు, మహిళలు సమీకరించి తెలంగాణ సాధన ఉద్యమకారుడిగా వంట వార్పు, రైలు రోకో, రహదారుల దిగ్బంధం వంటి కార్యక్రమాల ద్వారా 43 రోజులు రిలే నిరాహార దీక్ష లు నిర్వహించడంలో ముఖ్య భూమిక పోషించారు. అనంతరం కేసీఆర్ ఉద్యమ పటిమకు ఆకర్షితుడై అప్పటి టీఆర్ఎస్ లో చేరి పార్టీ ఆదేశాల మేరకు క్రమ శిక్షణ గల కార్యకర్తగా పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో పార్టీ అప్ప గించిన ప్రతి కార్యక్రమంల్లో రాష్ట్ర లో బి ఆర్ ఎస్ అభ్యర్థుల తరపున ప్రచారం చేసి వారి గెలుపులో క్రియశీల పాత్ర నిర్వహించారు. సంగాల విక్టర్ బాబు



సేవలను గుర్తించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడి గా నియమి చింది. విద్యా వంతుడు, ఉద్యమకారుడు, పార్టీలో చురుకైన నాయకుడిగా, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు విక్టర్‌బాబుకు ఎంపీ టికెట్ కేటా యించాలని జిల్లాలోని ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు దళిత సంఘాల నాయ కులు కోరుతున్నారు. విక్టర్ బాబుకు టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.



వేములవాడలో మంత్రి సురేఖ ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రికొండా సురేఖ సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి సురేఖ, మనవడు శ్రీయాన్ష్ మురళీ కష్ణపటేల్, ఇతర కుటుంబ సభ్యులకు అర్చకులు వేదాశీర్వాచనం అందించి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. తన మనవడు శ్రీయాన్ష్ మురళీ కష్ణపటేల్ పేరు మీద రాజరాజేశ్వర స్వామికి మంత్రి సురేఖ కోడె మొక్కును చెల్లించారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం మంత్రి సురేఖ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల పరిసరాల్లో తిరుగుతూ భక్తుల సౌకర్యార్థం అందిస్తున్న సేవలను, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ పాల్గొన్నారు.

'రైతు నేస్తం'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి

రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు.హనుమకొండ పలివేల్పుల,పరకాల రైతు వేదికలో మంగళవారం ఉదయం10 గంటలనుంచి 11.30 వరకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నుంచి టెలికాస్ట్ అయ్యే ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ఐఎఎస్ డా. బి. గోపి, సైంటిస్ట్ హెడ్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ సాయిల్ హెల్త్ మేనేజ్మెంట్ నుంచి డాక్టర్ ఎ. మాధవి,కొర్ర శంకర్, రామ చంద్రారెడ్డి, తదితర శాస్త్రవేత్తలు పాల్గొంటారని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ న్యూట్రియంట్ మేనేజ్మెంట్‌పై వీడియోలు ప్లే అవుతాయని,రైతులు స్వీట్ కార్న్ పంటలపై సందే హాలు ఉంటే శాస్త్రవేత్తలతో వీడియోకాల్‌లో నివత్తి చేసుకోవాలని, ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు, కాజీపేట, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి తదితర మండలాల రైతులు తప్పని సరిగా హాజరు కావాలని ఏడీఏ దామోదర్‌రెడ్డి తెలిపారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని దామెరా గ్రామంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ఆరె కుల సంఘం నాయకులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా విగ్రహ కమిటీ చైర్మన్ మోరె బాపురావు మాట్లాడుతూ, ఆరె కుల సంఘం ఇష్టదైవంగా భావించే ఛత్రపతి శివాజీ విగ్రహం దామెర గ్రామంలో ఏర్పాటు చేయడానికి భూమిపూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. త్వరలో శివాజీ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. గ్రహాన్ని ఏర్పాటు చేయడానికి భూమి ని మోరె రవి,మోరె బాపురావు ఇచ్చినందుకు ఆరే కుల సంఘం దామెర గ్రామ అధ్యకుడు ఇరువాల మల్లయ్య కుల సంఘం తరపునుండి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యదర్శి అంబీరు శ్రీనివాస్, విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు వారికేల రాజేశ్వర్ రావు, కరట్లపల్లి నగేష్,వరికెల కష్ణ,మురాల శ్రీనివాస్, వరికెల దామోదర్, మొరే రవీందర్, వరికెల బాపూరావు,గ్రామ శాఖ అధ్యక్షులు ఇరువాల మల్లయ్య, ఉపాధ్యక్షులు ఆధార్ సండి శ్రీనివాస్, మాచన పల్లి రాజు, కరట్లపల్లి భూపతి, మాజీ సర్పంచ్ చల్ల రవీందర్‌రెడ్డి, కడారి భిక్షపతి, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, సాతురి భాస్కర్,చంద్రమౌళి, ప్రభాకర్, మంతుర్తి శ్రీకాంత్, మంతుర్తి సమ్మయ్య, రమేష్ పాల్గొన్నారు.



కూచిపుడిలో అద్విక ప్రతిభ

నవతెలంగాణ-హన్మకొండ

నూతనంగా ప్రారంభించిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన నత్య పుష్పాంజలి కార్యక్రమంలో హనుమకొండకు చెందిన శ్రీ శివసాయి కూచిపూడి కళాబందం ప్రిన్సిపల్ దేవులపల్లి శ్రీవిద్య శిష్య బందం చే కూచిపూడి, భరతనాట్యంలో ప్రతిభ కనబరిచిన చిన్నారి శ్రీ అద్వికను దేవస్థానం యాజమాన్యం కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి చిన్నారి తల్లిదండ్రులు శ్వేత సాగర్ కతజ్ఞతలు తెలిపారు

కడియంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-రఘునాథపల్లి

స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుండి ఇటీవల కాంగ్రెస్‌లో చేరగా జనగామ జిల్లా నాయకులు, పిఏసిఎస్ చైర్మన్ గొంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్, నరేందర్ రెడ్డి, గారే మహేందర్రెడ్డి, రఘునాథపల్లి ఎంపీటీసీ సభ్యురాలు పేర్ని రవిఉషా తదితరులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల మాదిరిగా పని చేయాలని కోరారు.

గీత కార్మికుడికి ఎన్ఎస్‌యుఐ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇటీవల తాటి చెట్టు మీద నుండి పడి తీవ్రంగా గాయపడిన గీత కార్మికుని కుటుంబానికి ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ సోమవారం రూ. 10 వేల ఆర్థిక సహాయం అందించారు. భువనగిరి పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సహాయం అందించినట్లు అభిగౌడ్ తెలిపారు. జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన నామాల రవి గౌడ్ ఇటీవల తాటి చెట్టు ఎక్కుతూ తీవ్ర గాయాలై హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు నామాల శ్రీనివాస్ గౌడ్, జనగామ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈర్ల లక్ష్మణ్, ఎన్ఎస్‌యూఐ లింగాలగణపురం అధ్యక్షుడు ధీరజ్, జనగామ మండలం ఉపాధ్యక్షుడు లింగాల ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కమిటీ సిబ్బందికి శిక్షణ, అవగాహన : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ వరి ధాన్యం, కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస మద్దతు ధరపై (ఏ గ్రేడ్ - 2203, కామన్ గ్రేడ్-2183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం 17 శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్‌లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు సంబంధిత కొనుగోలు కేంద్రాల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణను ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీపీవో వినోద్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంఓ నరేందర్ రెడ్డి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఆర్డీఏ శ్రీనివాస్, డీపీఎం రాజేందర్ ప్రసాద్, లారీ కాంట్రాక్టర్స్, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జనగామ కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

సీపీఎం నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ పాషా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో రాపర్తి సోమయ్య మాట్లాడుతూ సీపీఎం నేతల పట్ల దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమర్యాదగా దురుసుగా ప్రవర్తించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సీపీఎం కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అహంకారపూరిత వైఖరి వలన ఎన్నికలు ఎలా సజావుగా నిర్వహిస్తారని ఏవైనా ఎన్నికలకు సంబంధించిన సమస్యలు ఉంటే జిల్లా రిటర్నింగ్ అధికారి గారికి ఫిర్యాదు ఎలా చేయాలన్నారు. అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, ఇక్బాల్, శ్రవణ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

వరి వేస్తే ఉరే అన్న నువ్వా పరామర్శించేది

- కేసీఆర్ పర్యటన పట్ల కొమ్మూరి అభ్యంతరం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 14 నెలల పాటు దేశ రాజధానిలో రైతులు పోరాడుతుంటే వారికి మద్దతుగా అసెంబ్లీలో ఒక తీర్మానం కూడా చేయని కేసీఆర్ వరి వేస్తే ఉరే అని స్పష్టంగా చెప్పిన కెసిఆర్ రైతులను పరామర్శించడం పట్ల మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం అయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ రాజధానిలో రైతుల పోరాటానికి మద్దతు పలకలేకపోయిన కేసీఆర్ నల్ల చట్టాలతో రైతుల వెన్నుముక విడిచి కార్పోరేట్ సంస్థల చేతిలో పెట్టేందుకు ప్రయత్నించిన బిజెపి ప్రభుత్వాన్ని ఏ ఒక్కరోజు కూడా విమర్శించకుండా చోద్యం చూశాడని ఆరోపించారు. 9 సంవత్సరాల కేసీఆర్ పాలనలో వేలాది మంది రైతులు ఉరివేసుకొని అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకుంటే ఏ ఒక్క రైతు కుటుంబాన్ని పరామర్శించలేని ఆరోపించారు. ప్రజల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను విమర్శించే స్థాయి కేసీఆర్‌కు లేదన్నారు. వందరోజుల పరిపాలనలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అనునిత్యం రైతుల కోసం పనిచేస్తున్న రేవంత్ రెడ్డి పరిపాలనతో భయభ్రాంతులకు గురై ఏనాడు రైతు సంక్షేమం గురించి ఆలోచించని కేసీఆర్ తెలంగాణ పోరాటానికి జీవం పోసిన పోరు గడ్డ జనగామ జిల్లాలో అడిగి అడుగుపెట్టినప్పుడే నీ పతనానికి నాంది పలికినట్లు అయిందని పేర్కొన్నారు. కేసీఆర్ పాలన పట్ల విరక్తి చెందే ప్రజలు గత ఎన్నికల్లో ఆయనను పక్కకు పెట్టారన్నారు. ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టిన ఇంకా కళ్ళు తెరవకపోతే కేసీఆర్‌ను ఏమని పిలవాలో అర్థం కావడం లేదని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రతిపక్ష పార్టీగా పనిచేస్తే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించే అవకాశం ఉందని, ఆ దిశగా ప్రయత్నాలు వేయాలని, పగటి వేషాలు మానుకోవాలని కేసీఆర్‌కు హితవు పలికారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి చేయూత



నవతెలంగాణ-రఘునాథపల్లి

మండల కేంద్రానికి చెందిన నిరుపేద ఆడబిడ్డ వివాహానికి ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త చేయూతను అందించారు. హైదరాబాదులోని తన నివాసంలో ఐలయ్య-ఎల్లమ్మ కూతురు ప్రసన్నకు వారి ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పించిన తోటి మిత్రులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఇటికలపల్లి గ్రామానికి చెందిన బోడ శీను మృతి చెందడంతో 1993-94 సంవత్సరంలో చదువుకున్న పదవ తరగతి తోటి మిత్రులు అతని మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సందెల బాల సిద్దులు, కోడూరి మహాత్మాచారి, ఎండి యాకూబ్, తిరుమల విజయభాస్కర్, తదితరులు హాజరై ఘనంగా నివాళులర్పించారు.

పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా, వడదెబ్బ నియంత్రణ చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రానున్న రెండు నెలల పాటు పక్కా ప్రణాళికతో తాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి తాగునీటి సరఫరా ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, హీట్ స్ట్రోక్, పాఠశాలల మౌలిక వసతుల కల్పనపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకొని సన్నద్ధంగా ఉన్నామని, ప్రతి రోజు తాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని, ప్రజలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. తాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని,పట్టణాలు, నగరాలలో, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్‌కు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. వానాకాలం 2023-24కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సీఎంఆర్, రా రైస్ డెలివరీపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సీఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీని నియమించాలని, క్షేత్రస్థాయిలో మరోసారి పాఠశాలలను తనిఖీ చేసిపక్కాగా ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడదెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదవుతున్నాయని, ఏప్రిల్, మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సీఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు



అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మేరకుఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమావేశంలో జిల్లాలో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు, సలహాలు జారీ చేశారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఆర్డీఓ మొగులప్ప, డీఈఓ రాము, డీపీఓ వినోద్ కుమార్, డీఎం సీఎస్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-జనగామ

ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ భువనగిరి పార్లమెంటు నుండి పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ని ఎన్నికల్లో గెలిపించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం జనగామ పట్టణంలోని కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం భువనగిరి పార్లమెంటు జనగామ నియోజకవర్గం సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ ప్రజా వ్యతిరేక విధానాలపై దేశంలో నికరంగా పోరాడుతున్న పార్టీ సిపిఎం అన్నారు. పార్లమెంట్‌లో వామపక్షాల బలం తగ్గడంతో బిజెపి కార్పొరేట్ శక్తులు ఈ 10 సంవత్సరాల కాలంలో అనేక ప్రజా వ్యతిరేక బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించారని దీని ఫలితంగా దేశంలో ప్రజానీకానికి రైతాంగానికి కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే పనిలో కేంద్ర బీజేపీ ఉందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు పార్లమెంటులో ఎర్రజెండా ఉండాలన్నారు. భువనగిరి పార్లమెంటు నియోజవర్గం నుండి సీపీఎం అభ్యర్థి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ప్రజా ఉద్యమాల్లో ప్రజలతో మమేకమవుతు వారికి అండగా పోరాడుతున్న వ్యక్తిని నన్ను గెలిపిస్తే నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను ప్రజల కోసం అర్పించిన చరిత్ర ఉందన్నారు. ఎర్రజెండా అంటే తెలవని ఇల్లు పల్లె లేదన్నారు. కావున ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిగా నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, సింగారపు రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, బెల్లంకొండ వెంకటేష్, పోతుకునూరి ఉపేందర్, బోడ నరేందర్, నాయకులు ప్రజ్ఞాపురం నరసింహులు పాండ్యాల అంజయ్య మీట్య నాయక్, కె.లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పి.కృష్ణమూర్తి, మినులాపురం ఎల్లయ్య, ఆర్.అశోక్, పి.నరసింహులు, అన్నేబోయిన రాజు, పి.కళ్యాణి, సిహెచ్.రజిత, బి.మల్లేష్, రామ సొక్క, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి

నవతెలంగాణ-జనగామ

మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.7వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా మూడవ మహాసభ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ఆర్ఎల్ మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంక్షేమ రంగానికి సంబంధించిన మెస్‌బిల్లులు, డైట్ చార్జీలను వెంటనే విడుదల చేయాలి, టోకెన్లు ఇచ్చిన వాటికైన బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. అలాగే వసతి గృహలకు కేటాయించిన మెస్ బిల్లుల బడ్జెట్‌ను ఈ కుబేర్ నుండి తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. నిన్నటితో టోకెన్ల గడువు ముగిసిందని ఆ కాలేజీల, వసతి గృహలకు సరుకులు సరఫరా చేసిన వారి పరిస్థితి ఏమిటి అని ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని రేపటిలోగా ఇచ్చిన టోకెన్లకు డబ్బులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్రంలోని వసతి గృహలకు బడ్జెట్ రాక, అలాగే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ రాక డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల పరిస్థితి దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన కారణం ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణం అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎన్నడూ ఫీజురీయంబర్స్‌మెంట్ నిధులను సక్రమంగా కాలేజీలకు చెల్లించలేదు డైట్ బిల్స్ ఇవ్వలేదన్నారు. నాటి ప్రభుత్వ నిర్వాకంవల్ల అటు కాలేజీ యాజమాన్యాలు, వసతి గృహ టెండర్ దారులు, ఇటు విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత మూడేళ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.7,800 కోట్ల బకాయిలు పేరుకు పోయాయి. ఫలితంగా అధ్యాపకులు, సిబ్బంది జీతభత్యాలు, కళాశాల భవన అద్దె, మెయింటెనెన్స్ ఛార్జీలు చెల్లించలేక గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయన్నారు. గత ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల్లో దాదాపు రూ.750 కోట్లు డిగ్రీ, పీజీ కళాశాలలకు మార్చి నెలాఖరు నాటికి చెల్లిస్తామని పేర్కొంటూ టోకెన్లు జారీ చేసిందన్నారు. అలాగే మెస్ బిల్స్ కూడా విడుదలకు కూడా టోకెన్స్ ఇచ్చారాని, ఈకుబేర్‌లో పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. ముగిసిన టోకెన్ల గడువుపై పునరాలోచలో చేయాలన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని అనేక రూపాల్లో తీసుకెళ్లినా ఇప్పటి వరకు స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.

విద్యారంగంలో అనేక మార్పులు తీసు కొస్తామని, ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వందరోజులైనా ఫీజు రీయంబర్స్ మెంట్, మెస్ బిల్లుల నిధులకు సంబంధించి నయాపైసా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సందీప్ ధర్మ భిక్షం, జిల్లా నాయకులు యాకన్న అర్జున్, సుమ, లవ కుమార్, రమేష్, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.





మాజీ సీఎం కేసీఆర్ కుంభకర్ణ నిద్ర వదిలింది

- మండలాధ్యక్షులు బాల్రెడ్డి, సీనియర్ నాయకులు విద్యానాథ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

సీఎం పదవిలో ఉన్నప్పుడు ఏనాడు రైతులని పట్టించుకోని కేసీఆర్ కుంభకర్ణ నిద్ర వదిలిందని రైతులను ముందు పెట్టి రాజకీయం చేస్తున్నాడని కాంగ్రెస్ మండల ఇంచార్జ్ నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు విద్యానాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో వడగండ్ల వర్షాలుపడి పంటలు నష్టపోతే నష్టపరిహారాన్ని ఇవ్వని కేసీఆర్ రైతుల పక్షపాతి అన్నట్లుగా నేను అండగా ఉంటా అంటూ రావడం విడ్డూరంగా ఉందని అన్నారు. కేసీఆర్ కుంభకర్ణ నిద్ర లేచిండు ప్రజలను మోసం చేయడానికే నిన్న దేవరుప్పులకి వచ్చాడు.పంటలు ఎండటానికి కారణం మీ పాపాలు కాదా..? ముందు చూపు లేకుండా కనీసం పరిజ్ఞానం లేకుండా ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడి రైతులకు తీవ్ర నష్టం కలిగించటం వల్ల ఈరోజు రైతుల పంటలకు మీరు కాదా..? సీఎం పదవిలో ఉండగా మీరు ఏ రోజైనా ప్రత్యక్షంగా రైతుల సమస్యలు, రైతు కూలీల సమస్యలు పరీక్షించుట కొరకు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించారా..? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో మీకు సరిపాడు మెజార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రతిపక్ష నాయకులను బెదిరించి ప్రలోభాలకు గురి చేసి వారిని మీ పార్టీలో జాయిన్ చేసుకున్న వ్యక్తి ఈ రోజు ఆ విధానాలను మాట్లాడడం మీ విజ్ఞతకు వదిలేస్తున్నాము. ఇప్పటికైనా నీ బుద్ధి మార్చుకోకుంటే ప్రజలు నీ పార్టీని రాష్ట్రంలో లేకుండా చేస్తారు. ఈ కార్యక్రమంలో జంగిటి విద్యనాథ్, దిడిగా రమేష్, కనకయ్య గౌడ్, నరేష్, అఖిల్, మాల తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులపై అవగాహన



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వచ్చే ఎన్నికల్లో సెక్టోరల్ అధికారులు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై అవగాహన సదస్సు మండలంలోని శివునిపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ డీఎస్ వెంకన్న మాట్లాడుతూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈవీఎం అమర్చు విధానం, ఫాం 12-డి ఓటు వినియోగించుకునే విధానం, తదితర అంశాలపై పలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల శిక్షణ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-జనగామ

జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అందరూ శ్రద్ధగా నేర్చుకోవాలన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణపై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ శిక్షణకు నియోజకవర్గం నుంచి (280) మంది పీవోలు, ఏపీవోలు హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య, పీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పేరిట రాజకీయాలు చేస్తున్న కేసీఆర్

- కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు కోడూరి మహాత్మచారి

నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతుల పేరిట మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు కోడూరి మహాత్మచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీఆర్ఎస్ రాజకీయం చేయడం సిగ్గుచేటు అన్నారు. అధికారంలో ఉన్న పది సంవత్సరాలపాటు రైతులను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎటువంటి విద్యుత్ కొరతలు లేవని, బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో 14 సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోబోతుందని, భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు ముందుకు వెళ్తామని తెలిపారు.

సమీకృత కంట్రోల్ రూంను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలోని సమీకృత కంట్రోల్ రూంను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా సీ-విజిల్‌కు సంబంధించి ఫిర్యాదుల వివరాలను సంబంధిత టీమ్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్‌ల పని తీరును పర్యవేక్షించారు. అదే విధంగా ప్రతి నియోజకవర్గానికి (3) చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్టాటిక్ సర్వేయిలన్స్ టీమ్ పని విధానాన్ని పరిశీలించి, తగు సూచనలు చేశారు. అనంతరం సువిధ పోర్టల్ గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం దుర్గా రావు, సంబంధిత టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవోదయ ఫలితాల్లో సిద్ధార్థ స్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని సిద్ధార్థ స్కూల్ నవోదయ కోచింగ్ సెంటర్ నవోదయ రిజల్ట్స్‌లో మళ్ళీ ఒకసారి ప్రభంజనం సృష్టించింది. సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ రామ్ కిషోర్ మీడియాతో మాట్లాడారు. ఈసారి ఏకంగా 12 సీట్లతో సిద్ధార్థ స్కూల్ మరొకసారి తనసత్తా నిరూపించుకుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నెంబర్‌వన్ స్థానాన్ని గత మూడు సంవత్సరాలుగా మరోసారి నిరూపించుకున్నామన్నారు. గత మూడు సంవత్సరాల నవోదయ రిజల్ట్ 2021-22 ఉమ్మడి వరంగల్ జిల్లా మీద రెండు సీట్లు 2022-23 ఉమ్మడి వరంగల్ జిల్లా 14 సీట్లు సాధించిన సిద్ధార్థ స్కూల్ పస్రా మాత్రమే అన్నారు. 2023-24 ఈ సంవత్సరం నవోదయ 12 సీట్లతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నవోదయ కోచింగ్ సెంటర్‌లో మొదటిస్థానం సంపాదించుకున్న సిద్ధార్థ స్కూల్ నవోదయ సెంటర్‌కే సాధ్యమైందన్నారు. పిల్లల తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్య సిబ్బందికి ఎంతో కష్టపడి భార్యాభర్తలు ప్రిన్సిపల్ కరస్పాండెంట్ కిషోర్, మౌనిక మేడం పిల్లలకు ఎంతో సహాయపడి వాళ్ళ చదువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా పిల్లలు సీట్లు సాధించినందుకు సిద్ధార్థ స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు స్కూల్ పిల్లల, తల్లిదండ్రులు తెలిపారు. నవోదయ రిజల్ట్స్‌లో మనం పస్రా గ్రామంలో ఉన్న సిద్ధార్థ హై స్కూల్ నుండి అల్లి మీదున, బేరెల్లి హార్దిక, కందిక నేహశ్రీ, ఊకె తరంగిని, వేముల నిఖిల్ గౌడ్ సాయి, వీణ అర్షియభాను, కుమారి, సాహిత్, బొట్టు రిషితేజ్, లేవుద్య రేవంత్, పైల్లి నితీష్ వర్మ, భూషబోయిన చందు, మనుపటి నవిత్రశ్రీ సీట్లు సాధించారు. ఆ పిల్లల తల్లిదండ్రులు కరస్పాండెంట్ కస్తూరి రాంకిషోర్, ప్రిన్సిపల్ మౌనికలను అభినదించారు.

జిల్లా రవాణా శాఖ అధికారిని కలిసిన మహేష్ నాయక్



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా రవాణా శాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుల్ రెహమాన్‌ను రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు, పత్తిపల్లి ఎంపిటిసి మహేష్ నాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సేవా సమితి జిల్లా యూత్ అధ్యక్షుడు యూత్ అధ్యక్షుడు జరుపుల పవన్ నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ రెండు సీట్లు సాధించిన ములుగు సెయింట్ ఆంథోనిస్ విద్యార్థులు



ములుగు : నవోదయ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో ములుగు సెయింట్ ఆంథోనిస్ హై స్కూల్ విద్యార్థులు రెండు సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏరువ కవిత తెలిపారు. బాలిని మన్విత్, బండారి అనన్య సీట్లు సాధించగా పాఠశాల యాజమాన్యం కరస్మాండెంట్ ఏరువ కవిత, డైరెక్టర్లు బోల్లం రవి, సానికొమ్ము వెంకటరెడ్డి, కందాల రమేష్, ఏళ్ళ మధుసూదన్ విద్యార్థులను సత్కరించారు. ఈ విజయ పరంపర గత 10 సంవత్సరాల నుండి కొనసాగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన బాలిని మన్విత్, బండారి అనన్యలను యాజమాన్యం అభినందించారు.

శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి : ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



పదవి విరమణ పొందిన ఉద్యోగులు అధికారులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయురారోగ్యాలతో ఉండాలనిఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చోళ్ళేటి ఇంద్రా చారిగా పదవీ విరమణ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆయనను శాలువాతో సత్కరించి మెమెంటోను అందచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చోళ్ళేటి ఇంద్రాచారికి అభినందనలు తెలిపారు. శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, ఎస్ఐ నగేష్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని జడ్‌పి హెచ్ఎస్ తాళ్లపూసపల్లి 2023-24 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు 18,500 రూపాయల విలువగల టిటిపి సౌండ్ సిస్టంను పాఠశాల హెచ్ఎం కోట కనకయ్యకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కనకయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ స్కూల్ అభివృద్ధిలో భాగ స్వామ్యులు కావాలని తాము చదువుకున్న పాఠశాలకి సేవ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్ కుమార్, శ్రీనివాస్, గోపి కృష్ణ, కుమారస్వామి, జావిద్, భార్గవి, రమేష్, ఫహీం, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్ర పరిధిలోని నూతన క్రిష్ణ ఫ్లెక్స్ ప్రింటింగ్ ఓపెనింగ్, రైల్వే స్టేషన్ సమీపంలో నవీన్ బైక్ పార్కింగ్ స్థలం, వ్యవసాయ మార్కెట్ రోడ్‌లో పిడిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రంను సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపులను సరైన మార్గంలో నడిపించుకుని ఎలాంటి ఒడుదోడుకులు లేకుండా అప్పుల పాలు కాకుండా కష్ట పడి పనిచేస్తే ఎక్కడైనా ఫలితం దక్కుతుందన్నారు. ఆర్థికంగా కుటుంబాన్ని పోషించుకుంటూ దినదిన అభివృద్ధి చెందాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, డీసీసీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవ రెడ్డి, ఇనుగుర్తి మండలాధ్యక్షులు కురెల్లి సతీష్, అయిబ్ ఖాన్, పట్టణాధ్యక్షులు రావుల మురళి, చిన్న వెంకన్న, తరాల వీరేష్ యాదవ్, పోలేపల్లి వెంకటరెడ్డి, చిదురాల వసంతరావు, అల్లం గణేష్, రాంబాబు, ఎన్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



ఎస్సీ షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రూప్-1 ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఇన్చార్జి ఆర్.బాలరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో ఉచిత గ్రూప్-1 శిక్షణను సోమవారం జిల్లా అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఆర్.బాలరాజు మాట్లాడుతూ ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు ఉచిత శిక్షణను నిర్వహిస్తుందన్నారు. ఆన్లైన్‌లో అప్లై చేసుకున్న వారు, చేసుకోని వారు కూడా నేరుగా నలంద డిగ్రీ కళాశాల ఉచిత శిక్షణకు హాజరై తమ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు. అభ్యర్థులకు మూడు నెలల పాటు ఉచిత వసతి భోజనం సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ విత్తనాల సుధాకర్, వివిధ సబ్జెక్టుల శిక్షణాధికారులు పాల్గొన్నారు.

నవోదయ సీటు సాధించిన గుర్తూరు విద్యార్థి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన పంజాల హిమబిందు అనే విద్యార్థి నవోదయ విద్యాలయంలో సీటు సాధించింది. పంజాల బుచ్చి రాములు, అరుణ దంపతుల సంతానమైన హిమబిందు తొర్రూరులోని ఎంపీపీఎస్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతోంది. తండ్రి ఆటో డ్రైవర్ కాగా తల్లి గృహిణి. ఆరవ తరగతిలో ప్రవేశాలకై జవహర్ నవోదయ విద్యాలయ సంస్థ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. జేఎన్‌వీలో సీటు సాధిస్తే ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు సీబీఎస్ఈ సిలబస్‌లో ఉచిత విద్య అందనుంది. ప్రతిభ ప్రాతిపదికన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం సీట్లు సాధించగా దానిలో హిమబిందు సీటు సాధించింది. పేదింటి బిడ్డ ప్రతిష్టాత్మక నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం పట్ల గుర్తూరు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు వర్షం వ్యక్తం చేశారు.



మీడియా విలువలు కాపాడాలి

- ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు గాడిపల్లి యాదగిరి

నవతెలంగాణ-మరిపెడ

మీడియా జర్నలిస్టులు జర్నలిజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, మీడియా విలువలను కాపాడడానికి కృషి చేయాలని డోర్నకల్ నియోజకవర్గస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి యాదగిరి అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి యాదగిరి, చిమ్ముల సాయిరెడ్డి వ్యవహరించారు. ఎన్నికల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నిక కాబడిన అధ్యక్షులు చెలమల్ల కిరణ్ మాట్లాడుతూ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా భయ్యా నాగరాజు,మంద ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా గండి విష్ణు, సహాయ కార్యదర్శులుగా చిమ్ముల సాయిరెడ్డి, దొంతు సృజన్, కోశాధికారిగా సుధాకర్, ఈసీ మెంబర్లుగా వీరాంజీ, జె.వెంకటేశ్వర్లు, పత్తి ప్రభాకర్, వెంకటనారాయణ, సంజీవ, నవీన్, నగేష్, కోల యాకయ్య, అనీల్, మహేందర్, సర్వేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, సతీష్, సురేందర్, రమేష్, విజయ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



యాసంగి వరి పండించిన రైతులకు చెందిన పంటలను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అధ్వర్యంలో ప్రారంభించిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంఘం కార్యదర్శి సింగు వెంకటేశ్వర్లు రైతులను కోరారు.జిల్లాఅధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంకు తీసుకొని వస్తే ఏ గ్రేడ్ రకం ధాన్యం క్వింటాకు 2202 రూపాయలు, కామన్ వరి ధాన్యం క్వింటాకు 2183 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సిబ్బంది హెచ్ రవి, భీముడు, శ్రీ రాములు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మంగపతిరావు ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఎం అధ్వర్యంలో ఘనంగా మంగపతిరావు వర్ధంతి

నవతెలంగాణ-గార్ల



ఉన్నత వర్గంలో పుట్టిన మంగపతిరావు బడుగు, బలహీన వర్గాలు, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మొదటి తరం కమ్యూనిస్టు నాయకులైన మంగపతిరావు ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరి నాయక్‌లు అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆపార్టీ సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు 23వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగపతిరావు చిత్ర పటానికి అంబటి వీరాస్వామి పూల మాలలు వేయగా, అలవాల సత్యవతి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ నిరుపేదలకు విద్యను అందించేందుకు మంగపతిరావు స్వచ్ఛందంగా వసతి గృహాన్ని ఏర్పాటు చేసి ఎందరో విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించారని, ఎడ్ల బండ్ల సంఘాన్ని, హమాలీ కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచారని చెప్పారు. నాడు మండలంలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని అణగారిన వర్గాల ప్రజలకు అండగా ఉన్నారని చెప్పారు. నేడు కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి పెను ప్రమాదంగా మారాయని, త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రధాని నరేంద్ర మోడీని ఓడించడం ద్వారానే దేశాన్ని మతోన్మాద విధానాల నుండి రక్షించడానికి అవకాశం ఉందని చెప్పారు. కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బీజేపీ మాటలు దేశ ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అ దిశగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పని చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, యం.నాగమణి, సిహెచ్. ఎల్లయ్య, టి.రమా, జి.వీరభద్రం, ఎ.రామకృష్ణ, కె.మహేశ్వరావు, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్, ఇస్తారి, మౌలానా, జడ శ్రీను, వి.కొండయ్య, బి.రాజేష్, బి.శివకృష్ణ, సర్వయ్య, రామకృష్ణ, కె.సుజాత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కారించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ సంక్షేమ శాఖలో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మెటిక్ చార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత 9 నెలలుగా ప్రభుత్వం డైట్ బిల్లులు ఇవ్వడం లేదని, డైట్ బిల్లులు ఇవ్వకుండా సంక్షేమ వసతి గృహాలను ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. బిల్లుల మంజూరు కేవలం తెల్ల పేపర్లలో చూసుకోవడానికే కనిపిస్తున్నాయని, సంక్షేమ వసతి గృహాల అధికారుల అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా డైట్ బిల్లులు సకాలంలో ఇవ్వని కారణంగా సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించడానికి వసతి గృహాల అధికారుల దగ్గర డబ్బులు లేని కారణంగా రెగ్యులర్ మెనూ ఇంప్లిమెంట్ చేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని, పౌష్టికవిలువలులేని ఆహారం కారణంగా విద్యార్థుల ఆరోగ్యం కుంటు పడుతుందన్నారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా బిల్స్ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిదర్శనం అన్నారు. 7 వేల కోట్లకు పైగా స్కాలర్‌షిప్,ఫీజురీయింబర్స్మెంట్ బకాయిలున్నాయని, ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తీవ్రంగా స్పందిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వమే వేసవి సెలవుల్లో ఎప్ సెట్, నీట్ కోచింగ్ ఇవ్వాలని, ఆర్థిక స్థోమత లేని విద్యార్థులు మెడిసిన్, బిడిఎస్, అగ్రికల్చర్ బీఎస్సీ వంటి కోర్సులు చదవలేక పోతున్నారని కార్పోరేట్ ప్రమాణాలతో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులు, స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, యం.డి హస్మ, మహేష్, వినయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ గిరిజన ఆడబిడ్డకు పలువురి ఆశీర్వచనాలు







నవతెలంగాణ-కేసముద్రం

మండల కేంద్రంలో పట్టణ శివారు బడి తండాకు చెందిన రేష్మ-దేవా నాయక్ దంపతుల రిసెప్షన్ వేడుకకు సోమవారం ఎమ్మెల్యే మురళీ నాయక్, సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు తరాల అర్చన-విరేష్ యాదవ్‌లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. చిన్న తనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథ అయిన గిరిజన బిడ్డ రేష్మ వారి పెద్దమ్మ భానోత్ అమ్మి-బాలు వద్ద ఉంటూ కుట్టు శిక్షణ నేర్చుకుంది. అదే తండాకు చెందిన ధరావత్ నిమ్మ-మంగమ్మల ప్రథమ పుత్రుడుతో వివాహం జరిపించారు. పెండ్లి పెద్దలుగా అమ్మి-బాలు కన్యాదానం చేయగా తండా వాసులు చందాలు వేసుకొని వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కొంత ఆర్థిక సహాయం అందజేయగా, సమ్మయ్యగౌడ్ పెళ్లి కానుకగా కుట్టుమిషన్ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ అనాథ ఆడబిడ్డకు బడి తండాలోని ప్రతి కుటుంబం ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి వివాహాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. రేష్మ కుట్టు మిషన్ నేర్చుకున్నందున ఉపాధి కోసం వివాహ కానుకగా కుట్టుమిషన్ అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్ల సంపత్, అజ్మీర రమేష్, వాంకుడోత్ రాజా నాయక్, కొండేటి కళాధర్, ఆయుబ్ ఖాన్, భానోత్ బాలు, నాయక్, వాంకుడోత్ సీతారాం, భూక్య బిచ్చు, బానోత్ చక్రు, భూక్య దుశ్యంత్, భానోత్ రమేష్, బానోత్ మారుతి, గుగులోత్ విజయ్, రవి నాయక్, భరత్, భానోత్ వీరన్న, బడి తండా వాసులు పాల్గొన్నారు. రేష్మ-దేవనాయక్ రిసెప్షన్‌కి కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు తరాలఅర్చన-వీరేష్ యాదవ్, టౌన్ మహిళా అధ్యక్షురాలు ప్రభ రాణి, కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి, ధనమ్మ, ప్రియాంక-వీరన్న ఆశీర్వదించి ఆర్థిక సహాయం అందజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

రేష్మ-దేవ నాయక్‌లను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, డీసీసీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంట సంజీవ రెడ్డి, ధస్రు నాయక్, మండలాధ్యక్షులు కురెల్లి సతీష్ అయుబ్ ఖాన్,రావుల మురళి,బాలునాయక్, ప్రియాంక, ఎన్ఎస్‌యూఐ జిల్లాఅధ్యక్షులు పేరుమండ్లచరణ్ గౌడ్, యూత్ నాయకులు అల్లం గణేష్ పాల్గొన్నారు.

అర్హులకే లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న

నవతెలంగాణ-మరిపెడ



బిల్డింగ్ రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల కోసం తీసుకొచ్చిన లేబర్ సంక్షేమ బోర్డు కార్డుని కొంతమంది దళారీలు ఇష్టం వచ్చినట్లుగా డబ్బులు వసూలు చేస్తూ అనర్హులకు సంక్షేమ బోర్డు కార్డులను ఇస్తున్నారని దీని తక్షణమే సంబంధిత అధికారులు ఎంక్వయిరీచేసి కార్డు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న అన్నారు. సోమవారం మరిపెడ మండల కేంద్రంలో పరశురాముల అధ్యక్షతన జరిగిన మరిపెడ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు (రిజిస్ట్రేషన్ నెంబర్ 320) మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న హక్కులని కార్మికులకు చెందకుండా లేబర్ సంక్షేమ బోర్డు కార్డులని దళారీలు వేలకు తీసుకుని అనర్హులకు కార్డు ఇప్పిస్తున్నారని దీనివల్ల నిజమైన కార్మికులకు దాని ఫలాలు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తొర్రూర్ ఆఫీసులో పర్మనెంట్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లేనందున కార్మికులకు కొంత ఇబ్బంది జరుగుతుందని వారున్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ కార్మికుల ఇబ్బందులని అర్థం చేసుకొని తొర్రూర్ ఎల్‌వోని తక్షణమే పర్మెంటుగా కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అట్లాగే కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఇస్తున్న సహకారాన్ని పెంచాలని, నార్మల్ డెత్‌కు రూ.5,00,000, యాక్సిడెంట్ డెత్ కు రూ.50 లక్షలు, ప్రసూతి కానుక రెండు లక్షల 50 వేల రూపాయలు, ప్రసూతి ఆపరేషన్ రూ.4 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నందిపాటి వెంకన్న, జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కార్యదర్శులు వీరస్వామి, యాదగిరి, భిక్షం ముత్తయ్య, కామిల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



పోలింగ్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ఉప ఎన్నికల అధికారి డేవిడ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడారు. రానున్న లోక్‌సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము, పిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.



త్రాగునీటి సరఫరాకు చర్యలు

- చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

వేసవికాలంలో తాగునీటి ఎద్దడి రాకుండా మానుకోట పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణంలో వేసవి కాలం తాగునీటి సరఫరాపై నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న ఆధ్వర్యంలో తాగునీటి పై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు పోవాలన్నారు.తాగునీటి బోర్లను మరమ్మతు చేయాలని త్రాగునీటి బావులలోపూడిక తీయాలని ఎప్పటికప్పుడు మోటార్లను రిపేర్లు చేయాలని పైపులైన్లను మరమ్మత్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ ఉపేందర్, ఫ్లోర్ లీడర్లు సూర్జపు సోమయ్య, అజయ్ సారధి, కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, పోతురాజు రాజు, దండెబోయిన వెంకన్న, బానోత్ హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-బయ్యారం



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం కార్యకర్తలు అభిమానులు సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ నాయకులు భూక్య రవి నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలో తెలంగాణ ప్రజల ఆస్తులను బీఆర్ఎస్ దోచుకున్నదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలుకు రూ. 500 గ్యాస్, 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్, ఇందిరమ్మ ఇళ్లు, సీఎం రేవంత్ రెడ్డి ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశారని, ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారన్నారు.2022వరకు దేశంలో ఉన్న ప్రతి పేదవారికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఎక్కడ ఇల్లు కట్టించారో భాజపా నాయకులు ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని, 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని మోడీ హామీ ఇచ్చారు కానీ పెట్టుబడి లేక లక్షల మంది రైతులు ఆత్మ హత్యలు చేసుకున్నారని, కనీస మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దులో దీక్షలు చేస్తుంటే మోడీ ప్రభుత్వం రైతుల పై తుపాకుల తుట పేల్చిందని, రైతులను బలి తీసుకుంది భాజపా ప్రభుత్వం కాదా..? అని ప్రశ్నించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యువ నాయకులు బానోతు సుధాకర్ నాయక్, శివాజీ, విక్రమ్, మంగీలాల్, సురేష్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

నా పనితనం చూసి టిక్కెట్ ఇచ్చారు

- ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్

నవతెలంగాణ-మరిపెడ

నా పనితనం చూసి మోడీ ఢిల్లీ పిలిపించుకొని బిజెపి అభ్యర్థిగా ఎంపీ టిక్కెట్ ఇచ్చినారని, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని బిజెపి ఎన్నికల కార్యాలయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాపై సమగ్రంగా అవగాహనఉన్న నాకు టికెట్ ఇవ్వడం పట్ల కార్యకర్తలు హుషారుగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్యా కాంతమ్మ నరసింహులపేట జెడ్పీటీసీ భూక్య సంగీత, ఎం.లక్ష్మణ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి ముందు బీజేపీ నాయకుల రగడ..

సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని బిజెపి ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సం సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రావు, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులపై కారాలు... మీరాలు నూరారు.. పార్టీలో సీనియర్లకు తగిన గుర్తింపు లేదని లంగలకు... దొంగలకు పార్టీలో పదవులు ఇస్తున్నారని వారు నాయకులపై మండిపడ్డారు. దీనిపై ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ సమాధానం చెప్తుండగా ఆయనకు కార్యకర్తలకు మధ్య వాగ్వాదం జరిగింది. అంతేగాక సమావేశంలో ఉండకుండా మహేష్ గౌడ్, రామ్ చందర్ రావులు సమావేశం బహిష్కరిస్తూ వెళ్లిపోయారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో బిజెపి నాయకుల, కార్యకర్తల మధ్య సమన్వయం లోపం ఉందని దానిని మేము సవరించుకుంటామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించాలంటే కేంద్రం ఇస్తున్న సంక్షేమ పథకాల పట్ల గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-ములుగు



కాసిందిపేట్ గ్రామంలో నిర్మిస్తున్నటువంటి అయోధ్య రామాలయమునకు రత్న హోటల్ యజమానిముప్పాడి శ్యామ్ సుందర్ రెడ్డి ఆలయ నిర్మాణార్థం లక్ష రూపాయలు,ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్వాయి గ్రామ వాస్తవ్యులు పైడాకుల అశోక్ 25 వేల రూపాయలు నిధులను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పురుషోత్తం రావు, అధ్యక్షులు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి విజేందర్, గ్రామ మాజీ సర్పంచ్ ఎండి అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్

నవతెలంగాణ-ములుగు



జిల్లా జడ్జి నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్విపి చంద్ర కళను లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తరుపున సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజకుమార్, లీగల్ ఎయిడ్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల వాహన తనిఖీలు

నవతెలంగాణ-ములుగు



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం మండలంలోని రహదారుల వెంట ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను పరిశీలించడంతోపాటు వాహనదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించి సొంత పూచికత్తుపై విడిచిపెట్టారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు. ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లయితే చట్టపర చర్యలు తీసుకోక తప్పదని ఎస్ఐ చల్ల రాజు తెలిపారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



నవతెలంగాణ-చిట్యాల

వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సోమవారం వరామర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థికసాయం అందజేశారు. తిరుమలాపూర్ గ్రామంలోని గోపగాని సురేందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని కుటుంబాన్ని పరామర్శించారు. బొనగని వరలక్ష్మి చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ తండ్రి అల్లకొండ సారయ్య, అనారోగ్య కారణంగా మతి చెందారు. గాంధీనగర్ గ్రామంలోని బొట్ల రాజు రోడ్డు ప్రమాదంలో మతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి .మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్.మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా నందరాజు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొట్ల రవి, గుండేపురెడ్డి రవీందర్‌రెడ్డి, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ పాల్గొన్నారు.

'ఫ్రొబెల్' గ్రాడ్యుయేషన్ డే వేడుకలుత



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ హైస్కూల్‌లో సోమవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రీప్రైమరి విద్యార్థిని విద్యార్థులకు స్కూలు ఆవరణలో నర్సరీ. ఎల్కేజీ .యూకేజీ. విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చిన్నప్పటినుండే ఒక గోల్ తో చదివితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. ఇప్పటినుండే కష్టపడి చదివి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం బాల బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. నర్సరీ విద్యార్థులకు బహుమతులు అందించారు. విద్యార్థులకు బెలూన్లు మోడల్స్ సర్టిఫికెట్ మెడల్స్ అందించారు. గీజు భాయ్ ప్రోగ్రాం అకాడమిక్ ఇయర్ ప్రోగ్రాం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పబ్బు శివ శంకర్, జగన్‌రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల పేరిట ప్రతిపక్షాలు రాజకీయాలు చెయొద్దు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట
నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటాం..
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రకతి వైపరీత్యం వల్ల రాష్ట్రంలో కొంత పంట నష్టం జరిగితే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ రాజకీయం చేయడం సిగ్గు చేటని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మండిపడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుద్దిళ్ల మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేండ్లలో రైతులను పట్టించుకోని కేసీఆర్ ఎంపీ సీట్ల కోసం దొంగ కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని ప్రాంతానికి చుక్క నీరు కూడా రాలేదని, మూడు పిల్లర్లు కుంగిపోయి ప్రాజెక్టు ఉనికికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ పాపం గత ప్రభుత్వానిదేనని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు గత ప్రభుత్వం ఫిబ్రవరి, మార్చ్ మాసాల్లో వినియోగించిన కరెంట్ కంటే ఎనిమిది శాతం అధికంగా కరెంటు కొనుగోలు చేసి మరీ సరఫరా చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కొరతలు లేవని, ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి జీరో బిల్లు అందిస్తున్నామని, 200 యూనిట్లలోపు విద్యుత్ వాడుకున్న వినియోగదారులు బిల్లులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రకతి వైపరీత్యం వల్ల కొంత పంట నష్టం జరిగిందని, నిజంగా పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తమ ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు. ఫోన్ టాపింగ్ అతిపెద్ద నేరమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని, తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదన్నారు. మేము ఆరోపిస్తే కాంగ్రెస్ ఆరోపిస్తుందని గగ్గోలు పెడతారని, కానీ బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య లిక్కర్ స్కాం ఫోన్ టాపింగ్ ఇతర అవినీతి ఆరోపణలపై ప్రజలకు జవాబు చెప్పలేకపోతున్నామని పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు.కార్యక్రమంలో పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యే లు విజయ రమణారావు, ఠాకూర్ మక్కాన్‌సింగ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీధర్‌బాబుకు సన్మానం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకొంది. నేషనల్ మేనిఫెస్టో తెలంగాణ రాష్ట్ర కమిటీ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకంపై భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు సోమవారం హర్షం వ్యక్తం చేసి మంత్రిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్ల పూర్తి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

యాసంగి ధాన్యం కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు పౌర సరఫరాలు, డిఆర్డీఏ, మార్కెటింగ్, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సోమవారం ప్రతి మండలంలో ఒక కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు మద్దతు ధర పొందేందుకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని తెలిపారు. ఈ నెల 10వ తేదీ వరకు నిర్దేశించిన మేర అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించు విదంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించేందుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. ధాన్యం ఏ గ్రేడ్ రకానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దతు దరకంటే తక్కువకు కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనలు కొరకు పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయడానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, డిఎం రాఘవేందర్, డిఆర్డీఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ్ కుమార్, మార్కెటింగ్ అధికారి కనక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

సీఐ మల్లేష్ యాదవ్...

నవతెలంగాణ-చిట్యాల

రానున్న పార్లమెంటు ఎలక్షన్ల సందర్భంగా ఓటు హక్కు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా నిర్భయంగా వినియోగించుకోవాలని సిఐ డి. మల్లేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ పోలీస్, కేంద్ర సిఆర్పిఎఫ్ సంయుక్త బలగాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కిరణ్ కరే ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ కవాతు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి భయభ్రాంతులకు లేకుండా వినియోగించుకోవాలని కోరారు. ఓటర్లను సంఘ విధుల శక్తులు రౌడీషీటర్ ఎలాంటి భయ భ్రాంతులకు గురి చేస్తే తెలంగాణ పోలీస్ ఎల్లవేళలా ప్రజల కోసం పాటు పడుతుందని అన్నారు. మండలంలో ఉన్న రౌడీషీటర్లు సంఘ విద్రోహ శక్తులు ప్రజలను ఎలాంటి ఇబ్బందుల గురిచేసిన తమ దష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్ టైంలో ఎవరైనా ప్రజలను ప్రోలోబపెట్టిన ఇబ్బందులకు గురిచేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రవణ్ కుమార్ సిఆర్పిఎఫ్ బలగాలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

ఉద్యమకారులకిచ్చిన హామీలను నెరవేర్చాలి

టీయూఎఫ్ ఫోరం భూపాలపల్లి ౦౦ జిల్లా నాయకులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రజాప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీయూఎఫ్ ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ పునర్నిర్మాణంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై తిరుగు ప్రయాణంలో సిద్దిపేట అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమర వీరులకు నివాళులు అర్పించి మాట్లాడారు. గత ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా ఉద్యమకారులకి 250 గజాల స్థలం హామీని వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులని గుర్తించడం కోసం ఒక కమిటి ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమ కారులకు ఉచిత బస్పాస్, ట్రైన్ పాస్, ఆరోగ్య కార్డును, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజన్న యాదవ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మల్హర్‌రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు సభాపత్ నాగరాజు నాయక్, మండల మహిళ అధ్యక్షురాలు బండారి యశోద, ఉద్యమ కారులు బడితెల వెంకటస్వామి పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో కేసీఆర్ కుటుంబం లక్ష కోట్లు కాజేశారు
పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
కాంగ్రెస్ గెలుపుకు సైనికుల పని చేయాలి
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-రేగొండ

రాబోయే పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష కోట్ల రూపాయలను కాజేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి భూపాలపల్లి ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివద్ధి చేయలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అడ్డదిడ్డంగా నిర్మించి లక్ష కోట్లను కాజేసిన కేసిఆర్ ప్రభుత్వం పరోక్షంగా ప్రజలకు ఈ కరువును సష్టించి పోయారని అన్నారు. భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలో 124 చెరువులు తెగి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గత పాలకులు ఒక్క చెరువును కూడా మరమ్మత్తులు చేయించలేదని అన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని గత పాలకులు మాటల్లో చెప్పారే కానీ ఆచరణలో అమలు చేయలేదని అన్నారు. 58 కోట్ల నిధులు తెప్పించి నియోజకవర్గంలోని 127 చెరువులకు మరమ్మత్తులు చేపిస్తున్నానని, వర్షా కాలంలోగా పనులు పూర్తి చేపిస్తానని అన్నారు. ఈ 100 రోజుల పాలనలో భూపాలపల్లి వంద పడకల హాస్పిటల్ లో రక్త కణాలు శుద్ధి చేసే మిషన్ ఏర్పాటు చేశానని, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఏర్పాటు చేయించాలని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సమస్యలు పరిష్కరిస్తున్నానని అన్నారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో ఈజీఎస్ నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని గుర్తు చేశారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా పాలన కొనసాగిస్తామని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కొరకు కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరి కి తప్పకుండా అవకాశాలు వస్తాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చి గెలిపించుకోవాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటానని అన్నారు. పాత కొత్త తేడా లేకుండా కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం లింగాల, పొనగండ్ల గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు గండ్ర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుటోజు కిష్టయ్య, కొడవటాంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఎంపిటిసిలు కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, మైస సుమలత బిక్షపతి, శనగిరపు వెంకన్న, సూర స్వాతి సుధాకర్, గంట గోపాల్, నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, నడిపెల్లి శ్రీనివాస్ రావు, బొట్ల థామస్, రమణ రెడ్డి, సుధాకర్, పట్టెం శంకర్, సురం వీరేందర్, వావిలాల రమేష్, బ్రహ్మం, సూర వేణు, క్యాతం సదయ్య, నాంసాని రాంబాబు, ఉపేందర్, సాబీర్, వెంకటస్వామి, బానోతు రవీందర్, గంజి రజినీకాంత్, మేకల బిక్షపతి, తిరుపతి గౌడ్, రమేష్ మునిగల స్వామి తది తరులు పాల్గొన్నారు.

భూపా లపల్లి టౌన్ : కార్మికుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లోడింగ్ అన్ లోడింగ్ సంఘం అధ్యక్షులు బౌతు విజయ్ అధ్యక్షతన జిల్లావ్యాప్తంగా హమాలీల సంఘం కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కార్మికులు పనికి తగ్గ వేతనం రాక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని కార్మికులకు హెల్త్ కార్డులు కమ్యూనిటీ భవనాల ఏర్పాటు చేస్తామని అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. సీఎస్ఆర్ డీఎంఎస్‌టీ నిదులను నియోజకవర్గ అభివద్ధికి వినియోగించాలని అన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలి కార్మికుల ను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు.కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చల్లూరి మధు, కౌన్సిలర్లు ముంజల రవీందర్ గౌడ్, దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అప్పం కిషన్ ,అంబాల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు హమాలీ కార్మికులు పోలవేణి రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 32 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్.. ఇద్దరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసి డ్రైవర్ ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన ప్రకారం.. మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్ లోడ్‌తో వెళుతున్న క్రమంలో తమ పోలీస్ సిబ్బంది పరిశీలించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్నారని తెలపడంతో డాక్టర్ను స్వాధీన పరుచుకుని డ్రైవర్ అనిల్ ఓనర్ సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.

చిట్యాల ఎంపీడీవోగా జయశ్రీ


నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండల ప్రజా పరిషత్ అధికారిగా టి జయశ్రీ నూతనంగా సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో పని చేసిన ఎంపీడీవో రామయ్య రిటైర్డ్ కాగా ఆయన స్థానంలో నూతనంగా కేంద్రములో నూతన మండల పరిషత్ అభివద్ధి అధికారిగా టి. జయశ్రీ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ల కౌన్సెలింగ్

నవతెలంగాణ-మొగుళ్లపల్లి



మండలంలోని వివిధ కేసులలో నిందితులుగా ఉన్న రౌడీ షీటర్‌లకు స్థానిక ఎస్సై బొరగల అశోక్ సోమవారం పోలీసు స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో రౌడీ షీటర్ లు శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎలక్షన్ దష్ట్యా వివిధ కేస్ లలో నిందితులుగా ఉన్నటువంటి రౌడీ షీటర్‌లను తహశీల్దార్ సునీత ముందు బైండ్ ఓవర్ చేశారు.

గోవులకు దాన బస్తాల వితరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు భూపాలపల్లి ప్రధాన ఆస్పత్రి వైద్యురాలు వంకదారు సుస్మిత సోమవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన డాక్టర్ సుస్మితకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలి

ఎంపీడీవో ఎల్ భాస్కర్



నవతెలంగాణ-గణపురం

గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా చూడాలని ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు సోమవారం మండలంలోని గణపురం గ్రామాలలో మంచినీటి పైప్ లైన్ లను. వాటర్ ట్యాంకులను మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రశాంత్. పరమేశ్వరి. తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పైప్ లైన్లు ఎక్కడ లీకేజీ అయినా తమకు చెప్పాలన్నారు వాటర్ ట్యాంకుల ప్రాంతంలో లీకేజీలు లేకుండా చూసుకోవాలన్నారు లీకేజీలతో మంచినీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల బాలయ్య అవకాశ ఉందన్నారు దీన్ని దష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తగా మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు పాల్గొన్నారు

నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

మండలంలోని గాంధీ నగర్ గణపురం గ్రామాలలో ఉన్న నర్సరీలను సోమవారం ఎంపీడీవో పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో 100శాతం మొక్కలు బతికేలా చూడాలన్నారు ఎండాకాలంలో ఎండలు విపరీతంగా కొడుతున్న దశ్య ఉదయం సాయంత్రం మొక్కలకు నీరు పట్టాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ శ్రావణ్ కుమార్. పంచాయతీ కార్యదర్శులు రాకేష్. విజేందర్. ఫీల్డ్ అసిస్టెంట్లు దూలం శ్రీదేవి. రామకష్ణ .తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టాన్ని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



కూలీలు ఉపాధిహామీ చట్టాన్ని వినియోగించుకోవాలని మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై కూలీలకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ పరిధిలోని మల్లారం, దబ్బగట్టు గ్రామాల పరిధిలో ఉపాధి కూలీలందరికీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 100రోజుల పాటు ఉపాధిహామీ కూలి పనులు ప్రతి ఒక్కరికి ఉంటాయని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం, ఏప్రిల్ 1వ తేదీ నుంచి లకూలీలకు ఉపాధి వేతనం రూ.272 నుండి రూ.300 వరకు రూ.28 పెరగడం జరిగినట్టు తెలిపారు. మల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఎక్కువ సంఖ్యలో కూలీలు ఉపాధిహామీ కూలి పనులకు వెళ్లాలని కూలీలకు కార్యదర్శి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ప్రకాష్ రావు, మేకల రాజయ్య, నేరేడు కొమ్మ రాజేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, గ్రామపంచాయతీ సిబ్బంది, అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

హనుమకొండ

మంగళవారం | ఏప్రిల్ 02, 2024 | www.navatelangana.com

అక్రమ మద్యం సీజ్

నవతెలంగాణ-ఆత్మకూరు

కిరాణం షాపులో అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని సీజ్ చేసిన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగింది. పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో గౌని రమేష్ అనుమతి లేకుండా తన కిరాణం షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తుండని సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం సాయంత్రం కిరాణం షాప్‌పై దాడి చేసి రూ.30వేల విలువగల మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు.

కొనుగోలు కేంద్రాల ద్వారానే లాభం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు లాభం జరుగుతుందని డీపీఎం ప్రకాష్ అన్నారు. మండలంలోని జయ గిరిలో శాంతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యానికి మద్దతు ధర రావాలంటే ఐకేపీ ధాన్యం కొనుగోల కేంద్రాల లోనే అమ్ముకోవాలన్నారు. దళారులను ఆశ్రయించి మోస పోవద్దని రైతలకు సూచించారు. ప్రస్తుతం వరి దాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ వరి దాన్యానికి రూ.2203, బి గ్రేడు రకానికి రూ.2183 లభిస్తుందన్నారు. దాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకుంటే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు.

తల్లితండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

పదో తరగతి ఇంటర్ చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆత్మకూరు సీఐ క్రాంతి కుమార్ తెలిపారు. పదో తరగతి, ఇంటర్ పరీక్షలు రాసిన పిల్లలు వేసవి కాలంలో సరదాకు, షికారుకు స్నేహితులతో కలిసి బావుల్లో చెరువులో, కుంటల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురైయ్యే అవకాశం ఉంటుందని, తల్లి దండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా, ఉంటూ వారిని కని పెడుతూ ఉండాలని సూచించారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ, శ్రీనగర్ గ్రామాల్లో సోమవారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం రోడ్డుప్రమాదంలో తీవ్ర గాయాలైన మండలంలోని బట్టుతండ కార్యకర్త అసావత్ రవిని పరామర్శించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్, నాయకులు పిచ్చిరెడ్డి, రంగు కుమార్, యాదవ సంఘం జిల్లా నాయ కులు చీమల బిక్షపతి, యువజన నాయకులు బొట్ల మధు,మాజీ ఎంపి టిసి దబ్బెట యాలాద్రి, జీడి వలరాజు, రాములు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి :

మండలంలోని వడ్లకొండలో శ్రీరంగ నాయకుల స్వామిగుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజ నేయస్వామి ఆలయ నిర్మాణం కోసం నవజీవన సొసైటీ ఇన్‌చార్జి దాడి లింగయ్య –నిర్మల దంపతులు సోమవారంవిరాళం రూ.లు 25,116 (ఇరవై అయిదు వెయ్యిల నూట పదహార్లు) నగదు అందజేశారు.

వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం డాక్టర్ కావ్య పేరును ఏఐసీసీ ప్రకటించింది. సోమవారం రాత్రి న్యూఢిల్లీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కావ్య అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. తొలుత బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య పేరును ఆ పార్టీ ప్రకటించిన విషయం విధితమే.

అనంతరం జరిగిన నాటకీయ పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థిత్వాన్ని వదులు కుంటున్నట్టు కావ్య ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు.

అనంతరం తన తండ్రి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు తాను కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ హైకమాండ్ ఇచ్చిన హామీలో భాగంగానే కావ్య అభ్యర్థిత్వం ఖారారైంది.

సోమవారం ఉదయం నుంచే ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్యను వెంట పెట్టుకుని మంత్రి కొండా సురేఖ దంపతులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను స్వయంగా వెళ్లి కలిసి రావడం గమనార్హం. అభ్యర్థిత్వం ప్రకటన నేప థ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించడానికి సమాయత్వమవుతంది.

కేసీఆర్‌వి అన్ని దొంగ మాటలే

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-హసన్‌పర్తి

రైతు బందు పేరిట రైతులను మోసం చేసింది మాజీ సీఎం కేసీఆరేనని ఆయనవి అన్ని దొంగ మాటలేనని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బందు పేరిట కేసీఆర్ కోట్ల రూపాయల కుంభకోణం చేశారని ఆరోపించారు. పగటి వేషగాళ్ల మాటలతో రైతులను మోసం చేయడానికే దేవరుప్పులకి కేసీఆర్ వచ్చారని దుయ్యబట్టారు. కేసీఆర్ గురించి ప్రజలకు తెలుసని ఆయన మాటల మాంత్రికుడే తప్పా ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదన్నారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దోచుకొని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకున్నాడని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబం, కేసీఆర్ ప్రజలను నయవంచన చేసి మోసం చేయడం వల్లే ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పి ఆ ప్రభుత్వాన్ని గద్దెదించారని అన్నారు. మొన్నటికి మొన్న కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాంలో ప్రజాధనాన్ని దోచుకోవడం వల్లే జైలుకెళ్లాల్సి వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ కుటుంబం కేసీఆర్ కూడా జైలు ఊచలు లెక్కబెట్టాల్సి వస్తుందని జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అతని కూతురు కడియం కావ్య ఎమ్మెల్యే నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి



పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ మార్నేని రవీందర్‌రావు, వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్‌రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిళి వెంకట్‌రెడ్డి, బొంపెల్లి దేవేందర్‌రావు, కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కాంగ్రెస్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం | ఏప్రిల్ 02, 2024 | www.navatelangana.com

జవహర్ నవోదయకు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-సంగెం



మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలోని శ్రీ వికాస్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో ఐదో తరగతి విద్యార్థి శాఖమూరి అనుదీప్ జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు పొందారు. ఆరో తరగతిలో ప్రవేశానికిగాను అర్హత సాధించడంలో తన ప్రతిభను కనబరిచిన అనుదీప్‌ని శ్రీ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ పెండ్యాల సురేష్, పాఠశాల ఉపాధ్యాయినీ బందం అభినందించారు.



నెక్కొండ :

నెక్కొండలోని విద్యోదయ గురుకుల విద్యాలయంలో చదువుతున్న రాపాక మధు నవోదయ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభచాటి సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీటు సాధించిన మధును నాగార్జున్‌రెడ్డితో పాటు డైరెక్టర్ పారిజాతం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ షరీష్, ఉపాధ్యాయులు గోపినాథ్, మల్లేశం, శిరీష, సాజీదా, రాణిలు అభినందించి ప్రశంసించారు.

నేడు బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవ తెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు మంగళవారం సాయంత్రం 4గంటలకు బీఆర్ఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం ఉంటుందని ఆపార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఈ సన్నాహక సమావేశానికి ముఖ్య అతితులుగా పెద్దపల్లి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మూడోరోజు కొనసాగిన ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ భీమారం సాయి నగర్ కాలనీ జెండా శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గౌరీ శంకర్ దేవాలయ ప్రతిష్టాపనలో మూడో రోజు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ యూత్ కమిటీ నిర్వాహకులు ఆటికం రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నెల మార్చి 30నుండి ఏప్రిల్ ఒకటవ తేదీ వరకు శని, ఆది, సోమవారాలలో సాయి నగర్ కాలనీ జెండా భీమారం గ్రామంలో శ్రీ గౌరీ శంకర,దుర్గ,గణేశ, సాయిబాబా పరిహార దేవత విగ్రహ ప్రతిష్టాపనలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే జరుపుటకు నిర్ణయించామని తెలిపారు.కార్యక్రమంలో హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు అటికం శంకర్ గౌడ్, చింతల లక్ష్మణ్ యాదవ్, శివ, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వరంగల్

మహానగర పాలక సంస్థలో ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడు చీకటి హరీష్ ఆదివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. చీఫ్ మెడికల్ ఆఫీసర్ మల్లె రాజేష్, ఆదేశాల మేరకు సూపర్వై జర్లు మాదాల సాంబయ్య, పసునూరి భాస్కర్‌లు దహన సంస్కారాల కోసం మహానగర పాలక సంస్థ నుండి రూ.10వేలు వారి మతుడి తల్లికి సూపర్వైజర్లు మాదాసి సాంబయ్య, పసునూరి భాస్కర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంతి, ఓ ఎస్జేఏసి యూనియన్ నాయకులు పుల్లా రమేష్, జన్ను ప్రకాష్, ఏకు సుధాకర్, సంగాల రాజు, రాజేష్ వారి తల్లికి రూ.10వేలు అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన నూనె వీరన్న సోమవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా మతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు, కంటెం ఏకాంతం,రావుల రాజు, మహమ్మద్ అలీ, నిరటి వెంకన్న,కొండా వెంకటేశ్వర్లు ,వంగ సాయికష్ణ పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్ గ్రామానికి చెందిన ఐలపాక రాజబాబు,కిడ్నీ సమస్యతో చికిత్స పొందుతున్న బర్ల బాబులను ఎంజీఎం ఆస్పత్రిలో జిల్లా కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, మాజీ సర్పంచ్‌లు కొల్లూరి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ రమేష్‌నాయక్ పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు బర్ల హరీష్, ఇస్లావత్ పీర్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించే సాలూరి రఘు జన్మదినం సందర్భంగా ఎంపీటీసీ -2 బొట్ల మహేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ సాయికష్ణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



శ్రీ కంఠమహేశ్వర రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు


నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ కంఠ మహేశ్వరస్వామి, రేణుక ఎల్లమ్మతల్లి ఉత్సవాలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ముందుగా గౌడ సోదరులందరూ నీళ్ల బిందెలతో ఊరేగింపుగా వెళ్లి కంఠమహేశ్వరస్వామికి, రేణుక ఎల్లమ్మ విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించారు. మంగళవారం కంఠమహేశ్వర స్వామికి, రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి, మత్తగొలుపుట, మోకు ముస్తాదుల పూజ, గావు పట్టుట, బలి ప్రధాన కార్యక్రమాలను నిర్వహించి, అమ్మవార్ల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించనున్నట్లు గౌడ కుల పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుటుంబీకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది మండల అధ్యక్షుడిగా సదానందం

నవతెలంగాణ-చిట్యాల



గ్రామ పంచాయతీ మండలం అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన అంకం సదానందం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు. గ్రామపంచాయతీ మండల ఉద్యోగుల సంఘం సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు సమావేశం అనంతరం గ్రామపంచాయతీ నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అధ్యక్షులుగా చిట్యాల కారోబార్ అంకం సదానందం, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల సంపత్, ఉపాధ్యక్షులుగా పోతుగంటి అమరేందర్ , గౌరవ అధ్యక్షులుగా మేదరి రాజేందర్, కోశాధికారిగా ఎలగొండ భద్రయ్య, ముఖ్య సలహా దారుడిగా బుర్ర సతీష్ గౌడ్, సభ్యులుగా బానోత్ రాకేష్, మంద రత్నాకర్, జన్నెసమ్మయ్య,పంబాల రాజయ్య, పంప్ ఆపరేటర్ కనుకుంట్ల భద్రయ్యగ, నియమితులయ్యారని తెలిపారు తనపై నమ్మకంతో మండల గ్రామ పంచాయతీ సిబ్బంది అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కతజ్ఞతలు తెలుపుతూ గ్రామపంచాయతీలో పనిచేసే సిబ్బంది సమస్యల పట్ల ప్రతినిత్యం అందుబాటులో ఉండి వారికి న్యాయం చేస్తానని తెలిపారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాటారం మండలంలోని కొత్తపల్లి లంబాడి తండాకు చెందిన తేజావత్ సరోజన ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది. సోమవారం ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మెన్ అయిలి మారుతి పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంబరాతి పోచన్న, యూత్ ఇన్చార్జ్ చింతకింది రాజు, ఫౌండేషన్ డైరెక్టర్, పిడుగు ఓదెల్, మస్క శంకర్ ఉన్నారు.

మండల ఎన్నికల కన్వీనర్‌గా నూనె అనిల్

నవతెలంగాణ-రాయపర్తి



బీజేపీ పార్లమెంట్ ఎన్నికల మండల కన్వీనర్‌గా మండల కేంద్రానికి చెందిన నూనె అనిల్‌ను నియమించినట్లు ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియమితులైన అనిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలను గడపగడపకు చేరవేస్తా అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశంలో జరుగుతున్న ప్రగతి గురించి మండల ప్రజానీకానికి తెలియజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. తమపై నమ్మకంతో అవకాశం కల్పించిన గంట రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ కు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, జిల్లా నాయకుడు కష్ణ రెడ్డి, భీష్మ రెడ్డి, రావుల అనిల్, మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి పాల్గొన్నారు.

వడదెబ్బ నుండి రక్షించుకుందాం

- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజతో కలిసి 'వడదెబ్బ నుండి రక్షించుకుందాం' అనే శీర్షిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పని ప్రదేశాలలో ఉండే కార్మికులు ప్రతి 20 నిమిషాలకు లేదా తరచూ త్రాగునీరు సేవించాలని, కార్మికులు నేరుగా సూర్యరశ్మికి గురికాకుండా జాగ్రత్త వహించాలన్నారు. మహిళలు, వృద్ధులు అవసరం మేరకే బయటికి రావాలని వీలైనంతవరకు ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే పనులు చేసుకోవాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే 108కి కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి అలేం అప్పయ్య, జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్ పాల్గొన్నారు.



బాధితులకు సత్వర న్యాయం అందేలా పని చేయాలి : ఎస్పీ

నవతెలంగాణ-ములుగు



బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని పోలీస్ స్టేషన్ రైటర్స్‌కు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ సూచించారు. ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో ములుగు జిల్లాలో గల అన్ని పోలీస్ స్టేషన్‌ల రైటర్స్‌తో జిల్లా ఎస్పీ డాక్టర్ సోమవారం శబరిష్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షలో పోలీస్ స్టేషన్ల వారీగా రైటర్స్‌తో పిటిషన్ల స్వీకరణ కేసుల నమోదు పార్ట్-1, పార్ట్-2 నమోదు ఛార్జ్ షీట్ నమోదు కోర్ట్ డిస్పోజల్ వంటి 7 ఇంటిగ్రేటెడ్ ఫార్మ్స్‌పై వారి యొక్క విధానాన్ని నైపుణ్యతను పరిశీలించి ఇంకా మెరుగైన విధంగా కేసులలో నమోదు పరిశీలించారు. ఈ యొక్క అంశాల నమోదు ఆధారంగా బాధితులకు స్వత్వర న్యాయం అందించేలాగున పనిచేయాలని ఆదేశించారు. ఎస్పీ ముఖ్యంగా టిఈసిడిఏటి నివేదికను పరిశీలించారు. ఈ యొక్క నివేదిక ద్వారా ఏఏ ప్రాంతాలలో నేరాలు, ప్రమాదాలు తరచుగా జరుగుతున్నవి పరిశీలించి నేరాలు ప్రమాదాల శాతాన్ని తగ్గించే దిశగా బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్స్‌ను అంటించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిడిసిఅర్బి రాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-తాడ్వాయి



ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. తాడ్వాయి ఏజెన్సీ గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా సరిహద్దు గ్రామాలైన బీరెల్లి, రంగాపూర్, కాటాపూర్, గంగారం గ్రామాల్లో సోమవారం నిఘా ఏర్పాటు చేసి ఈ వాహనాన్ని పూర్తిస్థాయిలో తనికి చేసి, వివరాలు తెలుసుకొని పంపిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

స్వచ్ఛందంగా రహదారి నిర్మాణం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో గిద్దెకుంట పారకం 200ఎకరాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో సోమవారం రైతులు సమావేశమై స్వచ్ఛందంగా రహదారి నిర్మాణానికి స్థలాన్ని రైతులు ఇస్తామని ముందుకు రాగా రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. బుస్సాపూర్ గ్రామంలోని గిద్దెకుంట పారకం గల సుమారు 200 ఎకరాల పంట పొలాలకు సరియైన దారి లేక ఇబ్బంది పడుతున్నటువంటి రైతులు దారి కోసం కొందరు రైతులు భూదానం చేయుటకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని ఇతర ప్రాంతాల రహదారి నిర్మాణం కోసం స్ఫూర్తిగా నిలిచారని గ్రామస్తులన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుపోగా అధికారులు స్పందించి వందరోజుల పనిలో భాగంగా 1100 మీటర్ల దారికి గాను తొమ్మిది లక్షల 47 వేల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రహదారి నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సేవలో యువత ముందుండాలి : ఏఎస్పీ

నవతెలంగాణ-మంగపేట



ప్రజోపయోగమైన పనులను చేస్తూ యువత ప్రజా సేవలో ముందుండాలని ఏఎస్పీ మహేష్ గీతే బాబా సాహెబ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్‌లో పోలీస్ శాఖ సహకారం జ్వాలా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఏఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా తత్పరత భావంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సిఐ రాజు, మంగపేట ఎస్సై గోదరి రవికుమార్, జ్వాలా యూత్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శి రాకేష్, బాబా, బండపల్లి రవి, మహేష్, ముకుందం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు చదువే భవిత : జాడి సాంబశివరావు



మంగపేట : విద్యార్థులకు, యువతకు చదువే బంగారు భవిత అని నేతకాని కులసంఘం మండల శాఖ అధ్యక్షుడు జాడి సాంబశివరావు అన్నారు.సోమవారం తిమ్మంపేట జెడ్పి పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఇటీవల పిహెచ్‌డి పూర్తి చేసుకుని ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళుతున్న తిమ్మంపేట గ్రామస్తుడు గోమాస్ శ్రీనివాస్‌ను నేతకాని కుల సంఘం ఆధ్వర్యంలో శాలువా పూల మాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సాంబశివరావు మాట్లాడారు. ఉన్నత చదువుల ద్వారానే కలలు సాకారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మంపేట జెడ్పి పాఠశాల హెడ్మాస్టర్ భాగ్యలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ రాంబాబు, ప్రగతి సేవా సంస్థ ఫౌండర్ జాన్, నేతకాని కులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దీకొండ కాంతారావు, మానవహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, నేతకాని కులసంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నరసింహ రావు, మాల మహానాడు మండలాధ్యక్షులు మైప లాలయ్య, అంబేద్కర్ సంఘం మండల నాయకులు బోడ రామచంద్రం, అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్.పి. కిరణ్, నేతకానికుల సంఘం నాయకులు సునారి నాగేంద్రబాబు, దుర్గం బిక్షపతి, కుమ్మరి చిన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గోమాస్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మండల కేంద్రంలోని ఆకులవారి గణపురం ప్రాంతంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలుపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించడం కోసం 144 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో సోమవారం నుంచి ములుగు 3, వెంకటాపూర్ 3, గోవిందరావుపేట 3,తాడ్వాయి 3,ఏటూరునాగారం 3, మంగపేట 2, వెంకటాపురం 2, కన్నాయిగూడెం 1, వాజేడు 1, మండలాల్లో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండవ వారంలో 73, మూడవ వారంలో 49 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు కష్టపడి శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి డబ్బులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. గ్రేడ్ ఏ రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 2,203 రూపాయలు , సాధారణ రకం వరి ధాన్యానికి 2,183 రూపాయల మద్దతు ధరతో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డిఏవో విజయ్ చంద్ర, డిసిఓ సర్దార్ సింగ్, గిరిజన సహకార సంస్థ మేనేజర్ దేవా, ఎమ్మార్వో జగదీశ్వర్ పాల్గొన్నారు.

వెంకటాపురం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం విక్రయాలు చేసి ప్రభుత్వం నిర్ణయం చెందిన మద్దతు ధర పొందాలని పీఎస్‌సీఎస్ సిఈఓ ఆర్‌వి సత్యనారాయణ రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మేల్ల శ్యామ్, సిబ్బంది పాల్గొన్నారు.

మరిపెడ : ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం అమ్ముకోవాలని, దళారీలను ఆశ్రమించొద్దని ఏపిఎం బానోతు రాములు రైతులను కోరారు. సోమవారం మండలంలోని తండ ధర్మారంలో శిరిడి సాయిబాబా గ్రామైక్య సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిసి రుక్మిణి, చందు, కొనుగోలు కేంద్రం అధ్యక్షురాలు గూగులోత్ బుజ్జి, కార్యదర్శి విజయ, డేటా ఆపరేటర్ చెన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిని కొట్టిన ఘటనలో కేసు నమోదు : ఎస్సై దిలీప్

నవతెలంగాణ-మహబూబాబాద్

కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలో డీజే సామాగ్రి దొంగిలించాడని నేపంతో అదే మండలం గుంజేడు గ్రామానికి చెందిన వంకాయల కార్తీక్ అనే యువకుడ్ని కొంతమంది కిడ్నాప్ చేసి కట్టేసి అర్ధరాత్రి బంధించి విచక్షణారహితంగా కొట్టిన ఘటనలో కేసు నమోదు చేసి ఏడుగురుని అరెస్టు చేసినట్లు కొత్తగూడ ఎస్సై దిలీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మార్చి 19న వివాహ వేడుకలకు వినియోగించే డిజె సామాగ్రి దొంగలించాడని కార్తీక్ అనే యువకుడ్ని కిడ్నాప్ చేసి తాళ్లతోకట్టేసి కర్రలతో విచక్షణ రహితంగాకొట్టి కులం పేరుతో దూషించిన ఘటంలో డిఎస్పి విచారణ నిర్వహించిన అనంతరం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనలో నిందితులు గద్దె అశోక్, హాటుకూరి హరీష్, చెవ్వ శివ, వట్టం నాగరాజు, గుగ్గిల నరసయ్య, భైరబోయిన అశోకు, గాజుల వెంకటేశ్వర్లును అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనలో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గార్ల : 11కెవి పోచారం ఫిడర్ మరమ్మత్తుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఎఈ మహేందర్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోచారం ఫీడర్ పరిధిలో ఉన్న సీతంపేట, శేరిపురం, బాలాజీ తండా, నగరం, పూమ్యా తండా గ్రామాలకు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన భరత్ కుమార్ రెడ్డి




గూడూరు : వరంగల్ పార్లమెంటు విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగూర్ల వెంకన్న ఉన్నారు.

ఉద్యోగ విరమణ ఉద్యోగంలో చివరి ఘట్టం మాత్రమే : సీఐ



గోవిందరావుపేట : ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగంలో ఒక చివరి ఘట్టం మాత్రమే అని జీవితానికి కాదని పస్రా సీఐ శంకర్ అన్నారు. సోమవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐ గాజుల సత్యనారాయణ ఉద్యోగ విరమణ ఎస్ఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ శంకర్ హాజరై మాట్లాడుతూ సత్యనారాయణ ఇకముందు సమాజానికి పూర్తిస్థాయిలో తన సమయాన్ని కేటాయించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అమెరికాలో ఉన్న ఏఎస్సై సత్యనారాయణ కుమారుడు ఆన్లైన్‌లోకి అందుబాటులోకిరాగా కార్యక్రమం అంతా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించటం జరిగింది. చివరగా ఏఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. చివర్లో ఏఎస్ఐని ప్రభుత్వ వాహనంలో లాంఛనంగా పంపించారు.

ఉద్యోగంలో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయి : శ్రీపాల్ రెడ్డి



గూడూరు : ఉద్యోగంలో చేసిన సేవలు గుర్తింపును తెస్తాయని తీసుకువస్తాయని పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. సోమవారం గూడూరు మండల కేంద్రంలోని జడ్పీపీఎస్ బాలుర పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి పదవీ విరమణ కార్యక్రమంలో దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర, జిల్లాల బాధ్యులు సంక బద్రి నారాయణ, రవీందర్ రెడ్డి, యాకూబ్ రెడ్డి పాల్గొన్నారు.



క్షుద్ర పూజల కలకలం

నవతెలంగాణ-వెంకటాపురం

తెల్ల గుడ్డలో కొబ్బరికాయ, నిమ్మకాయలు, పసుపు, కుంకుమ, కోడి మూడు రోడ్లు కలిసే ప్రాంతం వెంకటాపురం-ఎడ్జల్లపల్లి రహదారిపై బెస్తగుడెం గ్రామ సమీపంలోని రహదారిపై సోమవారం ఉదయం దర్శనం అవ్వడంతో బెస్తగుడేం గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం అర్ధరాత్రి గుప్త నిధుల కోసం పూజలు చేసివుంటారని కొందరు, ప్రతీ ఆదివారం రాత్రి ఆ ప్రాంతంలో పూజలు నిర్వహిస్తారని కొందరు బెస్తగుడెం గ్రామస్థులు ఆరోపించారు. ప్రధాన రహదారి కావడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి గ్రామస్థులకు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

గుడుంబా స్థావరాలుపై పోలీసుల దాడులు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని బాబోజి గూడెం గ్రామపంచాయతీ శివారుతండాలలో సోమవారం గుడుంబా స్థావరాలపై మరిపెడ పోలీస్‌లు దాడులు చేశారు. ఈదాడుల్లో 1500లీటర్ల బెల్లం, పానకం, 20లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకున్నారు. పలువురు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు అదనపు ఎస్సై గండ్ర సంతోష్ తెలిపారు. ప్రభుత్వం నిషేధిత పదార్థాలను సరఫరా చేయకూడదని, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

